RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 27 పేజీలు: 08 శుక్రవారం 11 జులై 2025

## బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే

# స్థానిక ఎన్నికలు

## మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

ప్రజా గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజ్వరేషన్లతోనే స్థానిక సంస్థలకు వెళ్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని..బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తేల్చి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని.. ఇందులో భాగంగానే బీసీ బిల్లు తీసుకొచ్చి అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్నారు. ఆర్డినెన్స్ ద్వారా 2018లో తీసుకొచ్చిన పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.




## మీ సేవలో మరో రెండు సేవలు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది.ఇప్పుడు కొత్తగా మరో రెండు సర్వీసులు ప్రవేశపెట్టింది. వివాహ ధృవీకరణ నమోదు, వ్యవసాయేతర మార్కెట్ విలువ పత్రాలు ఇక నుంచి మీ సేవలోనే అందుబాటులో ఉంటాయి. గృహ నిర్మాణాలు, ఇతర బ్యాంకు రుణాల కోసం వ్యవసాయేతర భూములకు మార్కెట్ విలువ ధృవపత్రాలు కూడా ఇప్పుడిక మీ సేవలోనే తీసుకోవచ్చు.






## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు


## తెలంగాణ జాగృతి విజయం

ప్రజా గొంతుక డెస్క్ కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలకు ఆమోదం తెలపడం తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, బీసీ సమాజం సాధించిన విజయం అని ఎమ్మెల్సీ కవిత పేరొన్నారు.తెలంగాణ జాగృతి మరో విజయంగా ఆమె అభివర్ణించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో సాగించిన ఉద్యమాలకు రేవంత్ సర్కారు దిగొచ్చిందని కవిత అన్నారు.

# ఏఐ తో సాధ్యం కాదు..

## ప్రోగ్రామింగ్ లో మానవ మేధకే గెలుపు

ప్రజా గొంతుక డెస్క్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా అభివృద్ధి చెందుతూ, ఉద్యోగాల భవిష్యత్తుపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్న తరుణంలో, ప్రముఖ సాంకేతిక విజ్ఞాని, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.వచ్చే 100 ఏళ్లయినా ఏఐ ప్రోగ్రామర్లను పూర్తిగా భర్తీ చేయలేదు" అని బిల్ గేట్స్ స్పష్టం చేశారు.ఏఐ కేవలం కోడింగ్‌కి ఒక 'అసిస్టెంట్' మాత్రమేనని ఆయన అన్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కోడింగ్‌లో ఏఐ తోడుగా ఉపయోగపడుతుందని, ముఖ్యంగా డీబగ్గింగ్, ఆటోమేటెడ్ టెస్టింగ్ వంటి పనుల్లో మానవుల భారాన్ని తగ్గించగలదని అభిప్రాయపడ్డారు. అయితే ఒక క్లిష్టమైన సమస్యను పరిష్కరించాలంటే, అక్కడ మానవ మేధలో ఉన్న సృజనాత్మకత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం (జడ్జిమెంట్), ఆలోచన ధోరణి, పరిస్థితులకు అనుగుణంగా మారే సామర్థ్యం అవసరమని ఆయన స్పష్టం చేశారు.




## త్వరలోనే ఏపీ

# డీఎస్సీ ఫలితాలు...!



ప్రజా గొంతుక డెస్క్ కొత్త టీచర్ల రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ లో మాట్లాడిన ఆయన%ా% గతంలో 12 సార్లు డీఎస్సీలు చేసి 1.66 లక్షల మందిని ఉపాధ్యాయులను నియమించామని గుర్తు చేశారు.గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా చేపట్టలేదన్నారు.కూటమి అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను నియమిస్తున్నామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ఆగస్టు నాటికల్లా వీరంతా పాఠశాలలకు వస్తారని ప్రకటించారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించామని గుర్తు చేశారు.

## వరి సాగు అవసరం లేదు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి వరి పంట సాగు పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు భారీగా పెరిగిపోయిందని గుర్తు చేశారు.మన రాష్ట్రంతో పాటు భారత దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా వరి సాగు పెరిగిపోయిందని అన్నారు. అలాగే తెలంగాణ వరి ఇంపోర్ట్ చేసుకోవడానికి ఇతర దేశాలు సుముకత చూపడం లేదని, ముఖ్యంగా యూరియా ద్వారా పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ఇతర దేశాలు ఇష్టపడటం లేదని ఈ సందర్భంగా ఎంపీ చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర రైతులు వీలైనంత వరకు వరి సాగు తగ్గించాలని, కేంద్రం కూడా తెలిపిందని, మరీ ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించాలని, యూరియా వాడిన పంటకు మార్కెట్లో డిమాండ్ లేదని తెలిపినట్లు ఎంపీ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం 11 జులై 2025



# మైసంపల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ముగ్గు కార్యక్రమంలో పాల్గొన్ననర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి కొంకట్ అజిత్ కి ఇందిరమ్మ ఇళ్ల ప్రెస్సింగ్ పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు గ్రామపాటి అధ్యక్షులు ఇటుకల మల్లలరావు మాజీ యూత్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ   కొలిపాక బుచ్చయ్య కుమార్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలంటే బూతుస్థాయిఅధికారు లే కీలకం

నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్  ప్రజా గొంతుక/హత్నూర జులై10/

గురువారం నాడు హత్నూర మండల బూతు స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం హత్నూర మండల కేంద్రము లోని రైతు వేదికలో నిర్వహించారు ఈకార్యక్రమంలో సూపర్ వైసర్లు ,మాస్టర్ ట్రైనర్ లు,అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్ లు, హత్నూరతహసీల్దార్ పర్వీన్ షేక్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఆర్డీవో  హాజరై %దీూా% లకు తగు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగాలంటే బూతు స్థాయి అధికారు లే కీలకం అన్నారు.ఎన్నికల విధులపై వారికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పర్వీన్ షేక్ తో పాటు %దీ ూ ూ% లు మాస్టర్ ట్రైనర్ లు,అసిస్టెంట్ మాస్టర్ ట్రైనర్ లు,సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటికైనా మారాలి.. విద్యార్థి సంఘాలు నిజమైన పోరాటం తోముందుకు రావాలి!

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా గురువారం ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలను తుంగలో తొక్కుతూ, తల్లిదండ్రులపై బాదుడు కొనసాగిస్తున్నాయి. వసూళ్ల పేరుతో ఏకపక్షంగా ధనార్జన చేస్తూ విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చుతున్నాయి. అలాంటి అక్రమాలపై విద్యార్థి సంఘాలు మౌనంగా ఉండడమంటే, అన్యాయానికి మద్దతు ఇచ్చినట్టే.మెనేజ్మెంట్‌లతో చుట్టరికాలు, హితబాధ్యతల ముసుగులో ఉన్న సంబంధాలు తేలిగ్గా విడిచిపెట్టి... నిజమైన ఉద్యమానికి రూపకల్పన చేయాల్సిన సమయం ఇది. తక్షణం విద్యార్థుల హక్కుల కోసం గళం వినిపించాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలంటే, పోరాటంలో నిజాయితీ చూపించాలి.మౌనం ఇక తప్పు. ఉద్యమమే పరిష్కారం



# కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన బీసీ హక్కుల పోరాట సమితి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల పట్టణంలో గురువారం అంబేద్కర్ విగ్రహం దగ్గర బిసి కార్పొరేషన్ రుణాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతియ బీసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జేబుకు నల్ల రిబ్బన్ లతో నిరసన తెలియజేసినారు అనంతరం వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గత 10 ఏళ్ళు అధికారంలో ఉండి బిసి కార్పొరేషన్ రుణాలు విడుదల చేసిన పాపాన పోలేదు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 18 నెలలు అవుతుంది రుణాలు విడుదల చేస్తున్నాం దరఖాస్తు చేసుకోండి అని చెప్పిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకొని రెండు నెలలు అవుతున్న సబ్సిడీ రుణాలు ఊసే లేకపోవడం బాధాకరం ఎంతో ఆశతో నిరుద్యోగ బిసి యువత స్వయం ఉపాధి కై దరఖాస్తు చేసుకొని రెండు నెలల కాలం అవుతున్న సబ్సిడీ రుణాలు విడుదల చేసిన దాఖలాలు లేవు ఇప్పటికైనా బీసీ నిరుద్యోగ యువతకు రుణాలు విడుదల చేసి కాంగ్రెస్ పార్టీ  బీసీ నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో నిరుద్యోగ యువతతో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు  గజేల్లి వెంకటయ్య శాఖపురి భీంసేన్ కీర్తి భిక్షపతి చంద్రగిరి చంద్రమౌళి ఆరెంధుల రాజేశం లక్ష్మీనారాయణ అంకం సతీష్ షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు



# విశ్వ గురు వ్యాసమహర్షి వచనాలు సదా ఆచరణీయం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల ఆధ్వర్యంలో వేద వ్యాసుని జయంతోత్సవాలు చౌటుప్పల పురపాలిక కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సంస్థ ఉపాధ్యక్షులు కానుగుల వెంకటయ్య అధ్యక్షత వహించారు.ఈ ఉత్సవంలో ప్రముఖ సాహితీవేత్త  ప్రధాన కార్యదర్శి బడుగు శ్రీరాములు మాట్లాడుతూ వేద వ్యాసుని సందేశాలు వచనాలు సదా ఆచరణీయమని,వాటిని త్రికరణ శుద్ధిగా పాటిస్తే సమాజం శాంతి ధామం అవుతుందని అన్నారు.ఈ గురు పూర్ణిమ నీ పురస్కరించుకొని ప్రముఖ పంచాంగ గణిత సిద్ధాంతి బ్రహ్మశ్రీ రాచకొండ వేణు కుమార్ ఆచార్య మరియు ఆరోగ్య సమాజ స్థాపన కై కృషి చేస్తున్న డాక్టర్ అవ్వారు శ్రీనివాస్ ప్రసాద్, సమాజ హితైసులు అయ్యాడపు ప్రతాపరెడ్డి,జిల్లా చంద్రం, ఎదునోజు విశ్వనాథ ఆచార్య బ్రహ్మశ్రీ రాచకొండ భాస్కరాచార్య లను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బడుగు జయప్రకాష్, కాసోజు విద్యారాణి బాలగోని వెంకటేశం,పోలోజు రాజు, పోలోజు వెంకటాచారి,దేశగొనీ శ్రీశైలం గౌడ్,సహ చట్టం ప్రతినిధి దబ్బటి శేఖర్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురు పౌర్ణమి బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 10 (ప్రజా గొంతుక):

నేడు గురు పౌర్ణమి మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు  డీకే. అరుణమ్మ గారి ఆదేశానుసారం గురు పౌర్ణమి సందర్భంగా గురువుని గౌరవించాలి సన్మానించాలని భారతీయ జనతా పార్టీ ఆదేశించడం జరిగింది. అందులో భాగంగా నేడు మల్దకల్ మండల దాసరపల్లి గ్రామంలో  గురువు గారిని శాలువాతో సన్మానించడం జరిగింది మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి,  బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఏవి  రెడ్డప్ప, దర్శెల్లివెంకటేష్, రఘుపతి రెడ్డి, రంగస్వామి, తదితరులు ఉన్నారు.

# దళిత కుటుంబం పై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి.

## గ్రామాన్ని కలెక్టర్, ఎస్పీ లు సందర్శించాలి. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



మెదక్ జిల్లా. శివంపేట మండలం, బిజిలపూర్ గ్రామంలో దళిత కుటుంబాన్ని కులం పేరుతో దూషిస్తూ దళిత మహిళ పై  సైతం మూకుమ్మడి దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చెయాలని, దళితులను సామాజిక బహిష్కరణ చేసె ప్రమాదం వున్నందున దళితులకు రక్షణ కల్పించాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. బిజిలపూర్ లో దాడికి గురైన ఆశయ్య,శ్యామల  కుటుంబాన్ని గురువారం నాడు దళిత బహుజన ఫ్రంట్ బృందం పరామర్శించి దళితుల తో సమావేశమై దాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ  తొలి ఏకాదశి పండుగ నాడు దళిత యువకులు రాంచరణ్( 17),సాయి వర్దన్( 17) లు స్థానిక కిరాణా షాపులు వస్తువులు తీసుకొని తిరిగి వస్తుండగా దళితేతరుడైన తుమ్మల మధు అనవసరంగా జోక్యం చెసుకొని దూషించి దాడికి పాల్పడ్డారు.విషయం తెలుసుకొని  అక్కడికి వెళ్ళిన  అన్నదమ్ములైన  పెద్దళ్ళో నవిన్, ప్రవిణ్,ప్రభులు మధును నిలదిసి ప్రశ్నించగా మిగతా మరో 20 మందికి దళితేతరులు వాళ్ళ పై సైతం దాడి చెశారన్నారు.అడ్డం పొయిన దళిత మహిళ శ్యామల ఆమె భర్త ఆశయ్య లను సైతం కులం పేరుతో దూషించి దాడికి పాల్పడ్డారన్నారు.అదె రోజు బాధితులు శివంపేట  పోలీస్ స్టేషను వెళ్ళగా బాధితులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి లొ చికిత్స చెయించారన్నారు.బాధితుల పి ర్యాదు మేకు తుమ్మల మధు మరో అయిదుగురి పై పోలీసులు ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినందున నిందితులను అరెస్టు చెసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కేసును ఉపసంహరించుకొవాలని  బాధితుల పై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. రాజి చెసుకొకపొతే సామాజిక బహిష్కరణ చెస్తామని హెచ్చరిస్తున్నందున పొలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలన్నారు. దళిత మహిళ బిసిలను నాటు వెయడానికి పనికి పిలువగా మేము రామని మితో మాట్లాడితే ,మీకు పనికి వస్తే జారిమాన వెస్తారట అని ఒ బిసి మహిళ దళితుల పనికి రా లేదన్నారు. దళితులపై దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. సామాజిక బహిష్కరణ కు పాల్పడే ప్రమాదం వున్నందున జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లు గ్రామాన్ని సందర్శించి పౌర హక్కు ల దినోత్సవాన్ని నిర్వహించి దళితులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళ్ళకల్ నర్సింలు, డిబిఎఫ్ జిల్లా నాయకులు గౌతోజిగుడ చంద్రం,దొంతి నర్సింలు, హ్యూమనిస్ట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణం..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 10 (ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా శ్రీనివాసుని కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఐజ పట్టణానికి చెందిన నవీన్ పర్ణిక దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరపున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు అర్చకులు మధుసూదనాచారి రవి వాల్మీకి పూజారులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం.

హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జులై 10:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొంతన్ పల్లి గ్రామంలో కురుమ వెంకటేష్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి చేతుల మీదిగా ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికేఆర్ యూత్ సభ్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ 56 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందచేత

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం భగత్ సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ దాతల సహకారం తో 56మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్ ,గాండ్ల సమ్మయ్య మాజీ వైస్ చైర్మన్ ఎర్రం విద్య సాగర్ రెడ్డి ల చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్ లు పంపిణీ చేసినారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గురుపౌర్ణమి సంధర్భంగా యువత జనం కోసం స్వచ్ఛంద సంస్థ మంచి కార్యక్రమాన్ని చేయడం హార్షనీయమైన గత 8సంవత్సరాల నుంచి పట్టణంలో యువత జనం సభ్యులు సేవలు చేస్తున్నారనీ భవిష్యత్ లో కూడా ఇంకా ఎక్కువ మంది సేవలు చేయాలని సంస్థ సభ్యులనీ అభినందించారు యువత అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ యువత స్వచ్ఛంద సేవా సంస్థ కు సహాయం చేస్తున్న దాతలందరికీ ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు రమాదేవి శోభ నాయకులు గూడ సత్తన్న,కోక్కుల సతీష్ సంగ రవి యాదవ్ భాస్కర్ యువత ఉపాధ్యక్షుడు వెరైటీ తిరుపతి , కార్యదర్శి కరుణాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# గురుపూర్ణిమ సందర్బంగా గ్రీన్ ఇండియా శ్రీ చైతన్య పాఠశాలలో...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 10 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ చైతన్య పాఠశాలల్లో గ్రీన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా నిరంతరం స్వధర్మాన్ని ధర్మసూక్ష్మాన్ని బోదిస్తు విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే గురువుల ప్రాశస్తం గురించి మరియు వ్యాస మహర్షి గురించి తెలియపరుస్తు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం, డీన్. శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి,వన సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తు భావి తరాల భవిష్యత్తుకు చెట్లే ఆధారం అని వాటిని రక్షించడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు.

# ఏజెన్సీ చట్టాల పై కల్వకుంట్ల కవితను కలిసిన సేవాలాల్ సేన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ జాగృతి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు గౌరవ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవిత గారిని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన కొత్తగూడెం క్లబ్ యందు కలిసి ఏజెన్సీ సమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.అదేవిధంగా గిరిజనుల సామాజిక పద్ధతులు, ఆచార వ్యవహారాలు, జీవన విధానంపై మిగతా మైదన ప్రాంత వాసులకు భిన్నంగా ఉండటం గిరిజనుల అమాయకత్వాన్ని నిరక్షరాస్య తను ఆసరా చేసుకోని తీవ్రదోపిడీకి గురికాకుండా రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన చట్టాలు 1/70 యాక్టు, పీసా చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయి.కానీ నేటి ప్రభుత్వ అధికారులు వీటన్నిటికీ మంగళం పాడేస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనుల ఫిర్యాదు పై అధికారుల స్పందన కరువుతుంది.తద్వారా గిరిజనులకు అన్యాయం జరుగుతుంది.జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు, బడా వ్యాపార వాణిజ్య సంస్థలు అయినా సీఎంఆర్, జీవి మాల్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్స్ లాంటివి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ అధికారుల సహకారంతో ఏజెన్సీ ప్రాంతాలలో ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలను బ్రాండ్స్ పేరుతో మభ్యపెడుతూ సొమ్ము చేసుకుంటున్నారు.అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న చైర్మన్ పదవులు అన్నీ గిరిజనులతో ఉండాలని ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఆర్టికల్ 244 (1) పార్ట్ ఏ, బి, సి, డి అనుసరించి మరియు 1/70 యాక్టు, పీసా చట్టాల ప్రకారం అన్ని పదవులు స్థానిక గిరిజనులకే సర్వహక్కులు ఉంటాయని భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నప్పటికీ ఏజెన్సీ చట్టాలను పట్టించుకోకుండా గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతాలలో చైర్మన్ పదవులను అధికారులే దగ్గరుండి పాల్వంచ పెద్దమ్మ గుడి చైర్మన్ పదవి తో పాటు భద్రాచలం చైర్మన్ పదవులను కట్టబెట్టారు.ఇలా అనేక గుడిలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యందు అన్యాయంగా గిరిజనేతరులకు కట్టబెట్టారు.ఈవిధంగా ఏజెన్సీలో గిరిజనులకు దక్కాల్సిన పదవులు గిరిజనేతరులు అనుభవిస్తూ గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు.అదేవిధంగా షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగాలు రాక గిరిజన నిరుద్యోగులు గోస పడుతున్నారు.భద్రాచలం ఐటిడిఏ లో ఏజెన్సీ డీఎస్సీ లేక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరుద్యోగులు పెరుగుతున్నారు.నేటికి అసలు ఉద్యోగ ఊసే లేదు కావున పై విషయాలన్నిటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, భూక్య సంజీవ్ నాయక్ ,రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్, కిరణ్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జీడిమెట్ల డివిజన్ లో గురు పౌర్ణమి వేడుకలు

ప్రజా గొంతుక జీడిమెట్ల

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లోని బౌద్ధ నగర్ లో శ్రీ సాయి బాబా ఆలయం లో గురు పౌర్ణమి సందర్బంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో ,వెన్నెల గడ్డ చెరువు వద్ద శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో గురుపాదక పూజ కార్యక్రమం లో పాల్గొనివెన్నెల గడ్డ లో శ్రీ సాయిబాబా ఆలయం లో గురు పౌర్ణమి సందర్బంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

# ఎంపీ వద్దిరాజు ఖమ్మం వరప్రదాత షిర్డీసాయి మందిరంలో ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక/ ఖమ్మం/ జూలై /10



ఖమ్మం గాంధీచౌక్ వద్ద కొలువైన వరప్రదాత షిర్డీసాయి మందిరంలో 15వ గురుపౌర్ణమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఆలయ కమిటీ చైర్మన్,ప్రముఖ వ్యాపారవేత్త వేములపల్లి వెంకటేశ్వర రావు ఆహ్వానం మేరకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర భక్తిశ్రద్ధలతో సాయిబాబాకు దీపారాధనతో ప్రత్యేక పూజలు చేశారు.వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ఎంపీ రవిచంద్ర అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు.ఎంపీ రవిచంద్ర కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు-సామ్రాజ్యలక్ష్మీ దంపతులను శాలువాతో సత్కరించి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు హాజరయ్యేందుకు వచ్చిన ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు ఆకుల గాంధీ,శీలంశెట్టి వీరభద్రం, మహంకాళి రాజశేఖర్ తదితరులకు వెంకటేశ్వర రావుతో పాటు కమిటీ సభ్యులు నిరంజన్,జగన్, ప్రసాద్, నాగేశ్వరరావులు సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు,దేవుళ్ల చిత్రపటాలను బహుకరించారు.

# త్వరలో అల్పాహారం అందించనున్న జిహెచ్ఎంసి5రూ.కేఇడ్లీ,పూరి,ఉప్మా

ప్రజా గొంతుక ప్రతినిధి మేడిపల్లి మండలం,



హైదరాబాద్, ఇందిరమ్మ క్యాంటీన్ల లో అల్పాహారం అందించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. హరే కృష్ణ మూవ్‌మెంట్ భాగస్వామ్యంతో గ్రేటర్‌లోని 150 కేంద్రాల్లో త్వరలో అల్పాహారం(టిఫిన్) అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భోజనంలానే రూ.5కే పౌరులకు అల్పాహారం అందించనున్నారు. ఒక్కో అల్పాహారానికి రూ.19 ఖర్చు కానుండగా.. అందులో రూ.14 జీహెచ్ఎంసీ భరించనుంది. లబ్ధిదారుల నుంచి రూ.5 వసూలు చేస్తారు.ఇడ్లీ, ఉప్మా, పొంగల్, పూరి, వడ వంటివి క్యాంటీన్లలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు అందించనున్నారు. ఇందుకు ఇప్పటికే ఉన్న అన్నపూర్ణ క్యాంటీన్లను ఆధునీకరిస్తున్నారు. 10/40 పరిమాణంలో 60 కేంద్రాలు, 10/20 పరిమాణంలో 79 కేంద్రాలు సిద్ధమవుతున్నాయి. వీటికి రూ.11.29 కోట్లు ఖర్చు కానుంది. మరో 11 కేంద్రాలను ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చేందుకు రూ.13.75 లక్షలు వెచ్చిస్తున్నారు. మొత్తంగా క్యాంటీన్ల ఏర్పాటుకు రూ.11.43 కోట్లు ఖర్చు కానుండగా.. జూలై మూడో వారంలో రూ.3 కోట్లు, ఆగస్టు మొదటి వారంలో రూ.4 కోట్లు, ఆగస్టు చివరి వారంలో రూ.4.43 కోట్లు విడుదల చేయాలని భావిస్తున్నారు అల్పాహారానికి యేటా రూ.15.33 కోట్లు అవసరమని జీహెచ్ఎంసీ అంచనా వేసింది. ప్రస్తుతం గ్రేటర్‌లోని 150 కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనం రూ.5కే అందిస్తున్నారు. ఒక్కో భోజనానికి రూ.27.50 ఖర్చవుతుండగా.. రూ.22.50 జీహెచ్ఎంసీ భరిస్తూ.. లబ్ధిదారుల నుంచి రూ.5 వసూలు చేస్తున్నారు. అన్నం, ఏదైనా కూర, పప్పు, పచ్చడి అందిస్తున్నారు. నిత్యం 30 వేల మందికిపైగా ఇందిరమ్మ క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ వద్దిరాజు

ప్రజా గొంతుక/ ఖమ్మం /జూలై /10



అనారోగ్యం పాలై ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గురువారం పంపిణీ చేశారు. బుర్హాన్ పురంలోని తన క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 13 మంది బాధితులకు వీటిని అందజేశారు. అనంతరం ఆయన చెక్కులు పొందిన లబ్ధిదారులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేసి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, నేలకొండపల్లి మండలం రాజారాంపేట సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 11 జులై 2025

# గురుపౌర్ణమి సందర్భంగా వినూత్నంగాగురు శిష్యుల చిత్రం

ప్రజా గొంతుక గజ్వేల్




గురుపౌర్ణమి పురస్కరించుకొని కర్బుజా కాయ మీద గురు శిష్యుల అనుబంధానికి సంబందించిన అద్భుత చిత్రాన్ని చిత్రించి తన గురుదేవులు అయినటువంటి స్వర్గీయ బీటుకూరి రాఘవాచార్యులకు అంకితం ఇచ్చి గురుభక్తిని చాటుకున్న సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాటాడుతూ..... తల్లి దండ్రులు జన్మనిస్తే, జ్ఞాన బిక్షతో పునర్జన్మనిచ్చే వారే గురువన్నారు.గత 26సంవత్సరాల క్రితం భక్తుల కోసం మా గురుదేవుల ఆశీస్సులతో స్థాపించిందే శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ అన్నారు. ఇప్పటికి 500కోట్ల లిఖిత రామ నామాలను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాల నుండి లక్షల మంది భక్తులచే లిఖింపజేసి 1000కోట్లకు శ్రీకారం చుట్టమంటే మా గురుదేవుల ఆశీస్సులే అన్నారు.



## బీఆర్ఎస్ రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలు గమనిస్తున్నారు పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి గురువారం విలేఖరులకు అందిజేసిన ఒక ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పోరాటాన్ని ప్రజలు గమనించాలని బిఆర్ఎస్ అధికారంలో వుండగా కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం చాలని, ఏపికి 64 శాతం తీసుకోవచ్చు అంటూ బిఆర్ఎస్ అదినేత నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణకు ద్రోహం చేసారనిగత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు మరింత ఎక్కువ వాటా వచ్చేది. తెలంగాణకు అదనంగా 220 టిఎంసిల నీటి వినియోగం పెరిగేది.కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం పేరుతో కూళేశ్వరం నిర్మాణం చేసి లక్ష కోట్ల ప్రజా దన్నాన్ని దుర్వినియోగం చేసి దుర్మార్గంగా మాట్లాడుతున్నారని అన్నారుతప్పులన్నీ బిఆర్ఎస్ చేసి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని బిఅర్ఎస్ చేస్తున్న విమర్శలను,తప్పుడు ప్రచారాలను ప్రజలు గ్రహించాలని కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తెలియజేశారు



## బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మహిళా సంఘం బోనకల్ మండల కమిటీ సందర్శన ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. బోనకల్లు ఆరోగ్య కేంద్రంలో 18 మంది ఉండవలసిన స్టాప్ 12 మంది ఉన్నారు. ఆరు పోస్ట్ లు ఖాళీగా ఉన్నా కాస్మోటిక్ చార్జీలు కొరకు గవర్నమెంట్ నుండి ఎలాంటి డబ్బులు రావడం లేదు. గోవిందాపురం (ఎల్) ఫస్ట్ ఏఎన్ఎం లేదు . అటెండర్లు ఇద్దరు ఉండాలి కానీ ఒక్కరే ఉన్నారు. ఉన్నవారికి కూడా జీతాలు లేవు స్వీపర్ చనిపోయినారు కానీ ఇంతవరకు కాళీ పోస్టుని భర్తీ చేయలేదు. మోటమర్రి సబ్ సెంటర్లో ఏఎన్ఎం బ్రాహ్మణపల్లి, కలకోట సెంటర్లో స్టాపు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత లోపించింది. మండలం నుండి వస్తున్న పేషెంట్లకు టెస్టులు చేసి మరుసటి రోజు వైద్యం చేస్తామని డాక్టర్ స్రవంతి ని వివరణ కోరగా ప్రభుత్వం పరంగా హాస్పిటల్ కి అందవలసిన సదుపాయాలు కొరవడినాయని వివరణ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత ప్రజాసంఘాల బాధ్యులు బంధం వెంకటరాజ్యం ఉమా తెల్లాకుల రజిని,లక్ష్మీ, వాణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతినిరుపేదకుఇందిరమ్మ ఇండ్లు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం...

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని లబ్ధిదారునికి అందజేసిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ప్రజాగొంతుక/ కేసముద్రం/ జూలై/ 10

కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారునికి లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు మంజూరు పత్రాన్ని అందజేసిన లియువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్ఈ సందర్భంగా గణేష్ గారు మాట్లాడుతూ:- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు,గత బిఅర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో కేసముద్రం పట్టణ పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు..ముఖ్యమంత్రి సలహాదారులు గా శ్రీ వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే డా!! భూక్యా మురళి నాయక్ ఎంపీ గా శ్రీ పోరిక బలరాం నాయక్ సారాధ్యంలో కేసముద్రం పట్టణానికి మొదటి విడతలో 89 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాం అని అన్నారు...ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు బానోత్ కోదండపాణి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు...

## గురుపౌర్ణమి సందర్బంగా ఎస్పీ వై యోగ గురూజీ ఆచార్య సైదయ్య గురువు కి యోగ శిక్షకులు గురువుకి పూల మాల శాలువాతో సన్మానం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జులై:10



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ నందు గురుపౌర్ణమి సందర్భంగా ఎస్పీ వై యోగ గురూజీ ఆచార్య సైదయ్య గురువుకి యోగ శిక్షకులు గురువుకి పూల మాల శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సురభి రాంబాబు, నాగచారి, సోమిరెడ్డి,పాపారావు, పేరూరు సతీష్, పులి యాలాద్రి , వూర శ్రీకాంత్ మధు, ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

## భద్రకాళి అమ్మావారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



భద్రకాళీ శాకాంబరీ నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా నేడు అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రి కొండా సురేఖ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి కొండా సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పూజించిన మంత్రి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు పోవాలని మంత్రి కొండా సురేఖ ప్రార్థించారు.





## తురక కాషా సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జులై 10 (ప్రజా గొంతుక ):

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జుబేర్ మరియు రాష్ట్ర సలహాదారులు చోటే హుస్సేన్ మియా ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నుతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా అధ్యక్షులు ఖాజావలి ఉపాధ్యక్షులు రుఖ్మతుల్లాప్రధాన కార్యదర్శి సమీ ఉల్లసహాయ కార్యదర్శి రహమతుల్లా జిల్లా ఇన్చార్జ్ షరీఫ్ గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది జిల్లా అధ్యక్షులు వలి మాట్లాడుతూ తూర్కాశ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని విద్యాపరంగా ఆర్థికపరంగా వెనుకబడి ఉన్నారని తూ కాశకులాన్ని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు.



## మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి.

ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ........కోరే రమేష్
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:10

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగర్జున సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అనుముల మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది

అనంతరం కోరే రమేష్ మాట్లాడుతూ ఈ ధర్నా యొక్క ముఖ్య ఉద్దేశం పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు మరియు స్కాలర్షిప్ల దాదాపుగా 8150 కోట్ల పెండింగ్ లో ఉన్నాయ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని చెప్పేసి 200 మంది విద్యార్థులతో ధర్నా చేయడం జరిగింది, విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలల గడుస్తున్నా కూడా ఇంతవరకు సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థులకు దుప్పట్లు అందించిన పరిస్థితి ఉంది సంక్షేమ విద్యార్థులకు మెస్ కాస్మోటికు విడుదల రాణి యెడల సంక్షేమ వార్డెన్ లు అప్పులు తెచ్చి పెట్టాల్సిన పరిస్థితి ఉంది ప్రభుత్వాలు ఎన్ని మారిన విద్యార్థుల జీవితాలు మారట్లేదని అన్నారు. తక్షణమే తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు మిస్ కాస్మోటిక్స్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు బురిగపాక వర్షిత్, నాగరాజు కార్తీక్ గోపి మధుప్రియ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పిఆర్సి ని ప్రకటించాలి

- టిఎస్యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూలి పిఆర్సి గడువు ముగుసి రెండు సంవత్సరాలు ఆలస్యమైందని వెంటనే 53/ పిట్మెంట్ తో పిఆర్సి ప్రకటించాలని పెండింగ్ డి.ఎ లను చెల్లించాలని, ప్రభుత్వ పాఠశాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రం గాని నియమించాలని పిఎస్‌హెచ్‌ఎం,పోస్టుల పదోన్నతులు కల్పించాలని,విద్యాశాఖలో గల ఖాళీలను భర్తీ చేయాలని, డిప్యూఈవో, డైట్ లెక్చరర్స్,జెఎల్స్ పదోన్నతులు ఇవ్వాలని, 010 పద్దు కింద మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సర్వీస్ రెగ్యులర్ చేయాలని అప్పటివరకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొసను మమత, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు కే శ్రీనివాస్, ఎస్. పరమేష్, జి.జగన్,జి వెంకటేష్, సి హెచ్ శ్రీరాములు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్మైల్ విత్ సైన్ వారి సహకారంతో బ్యాగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి,

మల్లాపూర్ డివిజన్ పరిధి నందు ఉన్న దుర్గానగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకుస్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ వారు పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, పెన్సిళ్ల ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సొసైటీ సభ్యులతో కలిసి విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు ,నోట్ బుక్స్ ,స్టీల్ ప్లేట్స్, గ్లాసులు ,పెన్సిల్లు అందజేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్ని కష్టసుఖాలు ఎదురైన చదువును నిర్లక్ష్యం చేయొద్దని చదువు అన్నిటికి ముఖ్యమని ఎట్టి పరిస్థితుల్లో చదువు నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థిని విద్యార్థులకు హితబోధ చేశారు .అనంతరం స్మైల్ విత్ షైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సొసైటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని అని అన్నారు.ఇంకాఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శేషగిరిరావు స్మైల్ విత్ సైన్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సత్యపల్, విశ్వనాథ్, భాస్కర్, లాజరస్, గ్రేసీ, రవి, అమిత్, స్థానిక నాయకులు భాస్కర్ దయాకర్ రెడ్డి, ఉస్మాన్, పీరునాయక్, వెంకటేష్, రఘు తదితరులు పాల్గొన్నారు

## కొండగట్టులో 30వసారి గిరిప్రదక్షిణ పూర్తి

ప్రజా గొంతుక/మల్యాల



మల్యాల మండలం కొండగట్టు లో చిలుకూరి బాలాజీ స్వామి శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మరామ్ స్వామి అద్వర్యం లో కొండగట్టు గిరి ప్రదక్షిణ చెయ్యటం జరిగింది. 30వ గిరి ప్రదక్షిణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు రావటంతో భక్తి సందడి నెలకొంది. పరిసర ప్రాతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప కు పాత్రులు కాగలరని కోరారు.ప్రతి నెల పౌర్ణమి రోజు గిరిప్రదక్షిణ చేయటం జరుగుతుంది.



## గురుపౌర్ణమి వేడుకల్లో కొలను హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరధిలోని బాచుపల్లి కేఆర్సిఆర్ కాలనీ లో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ ఎమ్ సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జూలై 10

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 10 వ తరగతి లో మంచి ప్రతిభను చూపి ట్రిపుల్ ఐటీ బాసర లో సీటు సాధించిన విద్యార్థిని ఏనుగు రుచిత ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు శాలువాతో సత్కరించారు. సన్మానించడం జరిగింది, సన్మానగ్రహిత రుచిత మాట్లాడుతూ నాకు సీటు రావడం లో ప్రధానోపాధ్యాయులు రాజు, ఇతర ఉపాధ్యాయులు సహకారం మరువలేను అని అన్నారు.అంతే కాకుండా తన వెన్నుతట్టి ప్రోత్సహించిన తల్లిదండ్రులు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ సాధించిన కుమారి రుచితకు అభినందనలు తెలుపుతూ విద్యార్థులందు ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకోవాలని,మన స్థాయిని స్థానాన్ని మార్చేది విద్య మాత్రమేనని,విద్యార్థులు అందరూ చదువు పట్ల ఆసక్తిని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుజాత,చందు, రాజకిరణ్, జాన్,అంజూమ్ బేగం, ప్రియాంక,శేఖర్,ఆఫీస్ సభర్డినేట్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## గురుపౌర్ణమి వేడుక కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండల కేంద్రంలో దేవుల సదానందం - రాజమణి మరియు సీతా రామాంజనేయ భక్తా మండలి(పరిసర గ్రామాలు) ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నందు సాముహిక భజన మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గురువులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నెదురు రాజేందర్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ చెల్పూరి రాజు ,ప్రధానకార్యదర్శి కతారాబాజీ చిరంజీవి , ఉపాధ్యక్షులు మాధం కల్పన భాస్కర్ , యాదగిరి నవీన్ ,మాజీ ప్రధానకార్యదర్శి మొకిడే ప్రభాకర్ కార్యదర్శులు కడివేండి లింగాచారి ,కొత్తూరి ప్రభాకర్ , బూత్ అధ్యక్షులు బత్తుల నాగరాజు , లడే విశ్వనాథ్ , ముప్పారపు రాజు , లాండే శ్రవణ్ గీసపాక చిరంజీవి మరియు తదితరులు పాల్గొన్నారు.


RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

### పెద్దపులి నాగారం గ్రామంలో.. విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు

దయచేసి మమ్మల్ని కాపాడండి.. అంటున్న విద్యార్థులు స్కూల్ గోడకి ట్రాన్స్ఫారం ఆనుకొని ఉండడంతో.. చిన్న పార్టీ గాలికి మంటలు ఎగిసిపడుతున్నయా ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ గోడ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో.. అక్కడ ఉన్న చెట్లు చిన్నపాటి గాలి రావడం తో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఈ అంటూ విద్యార్థులు తెలియజేశారు అలాగే ఈ యొక్క ట్రాన్స్ఫారం స్కూల్ గోడ నుండి తరలించడం కోసం గత మూడు సంవత్సరాల క్రిందటనే పక్కన మార్చడం కోసం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ అధికారులు ఇప్పటికీ పట్టించుకోకపోవడం వెంటనే స్పందించి ఈ యొక్క సమస్య నుండి విద్యార్థులకు విముక్తి కల్పించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు మరియు విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు కూడా దీనిపై వెంటనే స్పందించాలని కోరారు.. ఈ విషయం పైన మహేశ్వరం ఏఈ చక్రపాణి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది పరిస్థితి డేంజర్ లో ఉంది పిల్లలు చదువుకుంటారు వర్షాకాలం చెట్లు ముట్టుకున్న కరెంట్ షాట్ తగిలే అవకాశం ఉంది అంటూ ఫోన్ కాల్ చేసి చెప్పినప్పటికీ. అభి చెట్లు మాత్రం ముందుగా కొట్టిస్తాను ట్రాన్స్ఫారం అధికారులతో మాట్లాడి వెంటనే తీయిస్తానని తెలియజేయడం జరిగింది మరియు గ్రామంలో ఉన్నటువంటి హనుమాన్ దేవాలయం దగ్గర ఒక వేప చెట్టు ఉండడం వలన అక్కడ ఉన్నటువంటి నాలుగు ఐదు ఇండ్లలో కరెంట్ షాట్ రావడం జరుగుతుంది ఈ విషయాన్ని కూడా ఏఈ చక్రపాణి కి తెలియజేయడం జరిగింది వర్షాకాలం కాబట్టే గాలులో వేస్తుంటాయి రాత్రి వేళల్లో కరెంటు సమస్యలు తలెత్తుతాయి ముఖ్యంగా స్కూల్లో పిల్లలు చదువుకునే టైంలో అక్కడ ఏదైతే మంటలో వస్తున్నాయో వెంటనే చెట్లను తీయించి అక్కడి నుంచి ట్రాన్స్ఫారం పక్కనే ఏర్పాటు చేసినటువంటి దానిపైన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అందరు కూడా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది

10 Jul 2025 - Page 10

## ప్రజా గొంతుక వార్తకు స్పందించిన అధికారులు



కదిలి వచ్చిన అధికారులు సమస్యను వెంటనే.. పరిష్కారం చేసిన మహేశ్వరం ఏ ఈ చక్రపాణి ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో విద్యార్థులకు పొంచి ఉన్న ముప్పు. మరియు స్కూల్ గోడకి ట్రాన్స్ఫారం అనుకోని ఉండడంతో.. చిన్న పార్టీ గాలికి మంటలు ఎగిసిపడుతున్నాయి. దయచేసి మమ్మల్ని కాపాడండి అంటూ విద్యార్థులు చెప్పడంతో గ్రామంలో ఉన్న కరెంట్ తీగలకు చెట్ల కొమ్మలు అన్ని తీసివేయడం జరిగింది అలాగే ఆ యొక్క స్కూల్ దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫారం ని తొందరగా.. తరలించాలని కోరగా వెంటనే స్పందించిన అధికారులు.. వీలైనంత తొందరలోనే.. అక్కడినుండి ట్రాన్స్ఫారం తీసి పక్కకు ఏర్పాటుచేసిన దానిపై పెట్టిస్తానని ఏఈ చక్రపాణి మహేశ్వరం తెలియజేయడం జరిగింది

## పాఠశాల పున ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట




నర్సంపేట మండలం భోజ్య నాయక్ తండా లో బి న్ తండా వారియర్స్ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ . డిఇఓ. ఏ సీపీ. సీఐ ఎంపీడీవో. ఎంఈఓ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కే.వి.ఆర్ మల్లంపేట్ వాసులు సమస్యలు తీరుస్తామని హామీ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కె.వి.ఆర్ వ్యాలీ వాసులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య ఉందని నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి త్వరలో పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎమ్.సీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవం రెడ్డి, పద్మ రావు, మనోజ్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, రాజేష్, రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి వర్ధన్ రావు, సుజిత్, పవన్, కిరణ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాలా స్థలం ఆక్రమించుకొని నిర్మాణాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున చౌటుప్పల పుర పరిధిలోని వలిగొండ కు వెళ్లే రోడ్డులో లో బఫర్ జోన్ సంబంధించి నాలా స్థలం ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టినారు.ఇట్టి నిర్మాణనికి ఎన్ఓసి కి సంబంధించిన పవర్ ఎవరు ఇచ్చారు. పర్మిషన్ ఏ విధంగా వచ్చినది గతంలో ఈ యొక్క స్థలంలో నిర్మాణాలను జిల్లా కలెక్టర్ తొలగించినారు నేడు నాటి కలెక్టర్ మరియు పురపాలక పాలకవర్గం లేని సమయంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారు. గత 03-07-2025 న స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన గాని ఇంతవరకు మీ యొక్క అక్రమ కట్టడాలను నిలుపుదల కావున వీటిపై తగు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను తొలగించి ఈ యొక్క స్థలం మరియు నాలాకు రక్షణ కల్పించాలని స్థానిక చౌటుప్పల్ ఆర్డీఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ దూడల భిక్షం గౌడ్ రమణగోని శంకరయ్య కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకుని మల్లేశం పోలోజు శ్రీధర్ బాబు గుజ్జుల సురేందర్ రెడ్డి బత్తుల జంగయ్య గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ ఉబ్బు బిక్షపతి కాసుల వెంకటేశం గోశిక పురుషోత్తం దిండు భాస్కర్ తడక సురేఖ గోశిక నీరజ పాలెం అశోక్ కానుగు శేఖర్ ఉప్మాగుల నాగరాజు తోకల సాయి బుడ్డ సురేష్ బడుగు కృష్ణ పబ్బావంశీ గుండెబోయిన వేణు ఇటికాల దామోదర్ రెడ్డి వరగంటి భాను ప్రకాష్ గౌతమ్ కళ్యాణ్ రెడ్డి కార్తీక్ రెడ్డి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 11 జులై 2025

# కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ప్రజా గొంతుక కూకట్ పల్లి



నిమ్స్ లో చికిత్స పొందుతున్న కుకట్ పల్లి కల్తీ కల్లు బాధితులను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారు. బాధితులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ.... కల్తీ కల్లు తాగి ఇంత మంది ఆసుపత్రి బారిన పడడానికి ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యమే కారణం అన్నారు.కల్తీ కల్లు అమ్ముతున్న వారిపై ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.మొన్న సిగాచి ఘటనలో 40 మందికి పైగా మృతిచెందారు. ఇప్పుడు కల్తీ కల్లు కారణంగా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ అన్ని ఘటనలో అధికారుల నిర్లక్ష్యం కన పడుతోందన్నారు.కల్తీ కల్లు ఘటనలో దాదాపు వెయ్యి మంది బాధితులు ఉన్నారని తెలిపారు.ఆసుపత్రికి రాకుండా ఇంకా చాలా మంది ఇంట్లోనే ఇబ్బందులు పడుతున్నారు.అనధికారికంగా ఆరుగురు కంటే ఎక్కువే మరణించినట్టు వార్తలు వినిపిస్తున్నాయని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే విచారణ చేయించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. కల్లు కాంపౌండ్ యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి తెలంగాణ రాష్ట్రంలో మన పునరావతం కాకుండా చూడాలని డ్రగ్స్, గంజాయి లతో పాటు కల్తీ కళ్ళను నిషేధించాలి అని మాట్లాడారు. పరామర్శించిన వారిలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పాలడుగు భాస్కర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు డిజి నరసింహారావు, సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాముల నాయక్, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనగంటి వెంకటేష్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, ఆర్.సంతోష్, కిరణ్, పవన్,కె. విజయ్, ధర్మారావు, విజయ, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# డబల్ బెడ్ రూమ్ లలో కనీస వసతులు మెరుగుపరచడం కోసం కమిషనర్ ను కలిసిన దాన గళ్ళయాదగిరి

మేడిపల్లి మండలం ప్రజాగొంతుక ప్రతినిధి న్యూస్ టుడే బోడుప్పల్,

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 డివిజన్ నందు రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ దాన గళ్ళ యాదగిరి బోడుప్పల్ కమిషనర్ కలవడం జరిగినది . అనంతరం దాన గళ్ళ యాదగిరి మాట్లాడుతూ ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి అందులో (1) మెట్లకు రైలింగ్ ఇవ్వడం(2) బిల్డింగ్ పైన షెడ్డు గురించి (3) సీసీ కెమెరాల ఏర్పాటు గురించి కమిషనర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. పై అంశాలకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ తక్షణమే డబుల్ బెడ్ రూమ్ లో ఏరియాలో ఎంక్వయిరీ చేసి పనులు మొదలుపెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ అధ్యక్షులు చిప్పల శ్రీధర్ ,ప్రధాన కార్యదర్శి తుక్కోజి అమరేందర్ , గౌరవ అధ్యక్షులు అన్నం దాసు బిక్షపతి, సలహాదారులు రాజగోపాల్, కుమారస్వామి, బ్లాక్ ఇన్చార్జ్ సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగినది



# దండుమల్కాపురంగ్రామ నూతన కన్వీనర్ గాముదిగొండ వెంకటేష్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బిఅర్ఎస్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం,దండు మల్కాపురం గ్రామ నూతన కన్వీనర్ గా ఎన్నికైన ముదిగొండ వెంకటేష్.వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కి మరియు చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్ కు మరియు దండు మల్కాపురం బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరికీ నా యొక్క ధన్యవాదాలు ముదిగొండ వెంకటేష్ మాట్లాడుతూ నేను బిఅర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలియజేస్తూ నాతోపాటు నన్ను అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తానని నా మీద నమ్మకం ఉంచి నా నాతో పాటే పార్టీ బలపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని నా యొక్కఎన్నికైన కో కన్వీనర్ జొన్నగంటి గోపాలు వెంకటేశు సిలివేరి వెంకటేశు గొర్ల బుర్ర జంగారెడ్డిగూడెం యూత్ కన్వీనర్ చామట్ల పరమేష్ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్ మల్కాజ్గిరి శ్రీశైలం గ్రామ ప్రచార కార్యదర్శి రాచర్ల వెంకటేష్ పబ్బు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి వైద్యుని కేసు విషయంలో రిపోర్టు రాగానే తగిన చర్య తీసుకోవడానికిసిద్ధంగా ఉన్నాం

రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్
ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ గురువారం పట్టణ ఎస్సై జి రాజశేఖర్ స్పందిస్తూ ఇటీవల ఆర్.ఎం.పి వైద్యుని నిర్లక్ష్యంతో మృతి చెందిన శ్రీనాథ్ విషయం తెలిసిందే పట్టణ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అయిన అవాస్తవలను, అపోహలను, ఆధారాలు లేని మాటలను నమ్మవద్దు అనిఎవరైనా వ్యక్తులు ఇట్టి కేసు విషయంలో అవాస్తవాలను, అపోహలను తప్పుగా ప్రచారం చేస్తే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అనిగత కొన్నిరోజుల క్రితం రామకృష్ణాపూర్ పట్టణంలోనీ కాకతీయ కాలానికి చెందిన గొల్లపల్లి శ్రీనాథ్ 25 సంవత్సరాల యువకుడికి నడుము నొప్పి రావడంతో అతన్ని తన తండ్రి పట్టణంలో గల ఒక ప్రయివేట్ వైద్యుడి వద్దకు తీసుకుపోగా అతనికి అ వైద్యుడు ఇంజక్షన్ వేసి, టాబ్లెట్ ఇవ్వడంతో కొద్దిగా నొప్పి తగ్గినదని శ్రీనాథ్ తన ఇంటికి తిరిగి వెళ్లిన కొద్దిసేపటికి,అతని నోట్లో నుండి నురగలు రావడంతో వెంటనే మంచిర్యాల లోని ఒక ప్రయివేట్ హాస్పిటల్ తీసుకెళ్లగా అక్కడ డాక్టర్ అతన్ని పరిశీలించి చనిపోయాడని చెప్పడంతో,మృతుడి తండ్రి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాంఅయితే గత కోన్ని రోజుల నుండి కొంతమంది ఇట్టి విషయాన్ని పక్కదారి పట్టించి, బాధితులకు పట్టణంలోని ప్రజలకు అవాస్తవాలను, లేనిపోని అపోహలను సృష్టించి అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలలో అభద్రతభావాన్ని కల్పిస్తున్నారు, ఈ విధమైన చర్యల వలన ప్రజలకు చట్టం మీద న్యాయం మీద నమ్మకం పోయేలా కొందరు వ్యక్తులు ప్రవర్తిస్తున్నారు అనిఈ విషయంలో మృతుడి యొక్క తండ్రి ఇచ్చిన దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి, మంచిర్యాలలోని ప్రభుత్వ హాస్పిటల్ లో శ్రీనాథ్ మృతదేహంకు శవపరీక్ష పోస్టుమార్టం చేపించడం జరిగిందనీ, మృతుడి మరణానికి సరైన మరణ కారణం తెలుసుకోవడానికి గాను (ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ) నివేదిక రావాల్సి ఉన్నదని, అట్టి నివేదిక రాగానే తదుపరి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఒకవేళ మృతుడు శ్రీనాథ్ చనిపోవడానికి ప్రయివేట్ వైద్యుడు వేసిన ఇంజక్షనే కారణం అనీ (ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్) నివేదికలో కనుక వచ్చినట్లయితే, అట్టి నివేదిక ఆధారంగా అట్టి ప్రయివేట్ వైద్యుడి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలోలో 413వ రోజు అన్నదాన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న దంపతుల కుమార్తె " మంతూర్తి సాన్విక " పుట్టినరోజు సందర్భంగా మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న దంపతుల సహకారంతో ములుగు రోడ్డు, హనుమకొండ లోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 413వ రోజు ఆశీర్వాద భోజనం అన్నదాన (అన్న ప్రసాదం) కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంతూర్తి శ్రీనివాస్ – స్వప్న, మంతూర్తి సాన్విక, మంతూర్తి రియాన్షి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు

# ఒకటో వార్డులో గుంతల రోడ్డును కంకర డస్ట్ తో పూడుస్తున్న కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ లక్కార్స్ రమేష్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణంలో ఒకటో వార్డు పరిధిలో వర్షాలతోటి గుంతల మయంగా ఉన్న రోడ్లలో బ్రహ్మంగారి వీధి మరియు మార్కండేయ కాలనీలో వర్షాలతోటి రోడ్లు మొత్తం ధ్వంసం అయినాయి అట్టి రోడ్లలో నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ నిధులను ప్రజలు నిత్యం నడుస్తూ ఇబ్బందులకు గురవుతున్న రోడ్లలో వందలను కోల్పడం కోసం కంకర డస్ట్ కలిపి బొందలను పూడ్చడం జరిగిందని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లక్కాస్ రమేష్ తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ప్రజా సమస్యలు పరమావధిగా మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కాలనీ సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు భవిష్యత్తులో మరిన్ని సమస్యలకు పరిష్కార పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండదండగా ఉంటుందన్నారు

# నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



ఖానాపురం మండలం వేప చెట్టు తండా గ్రామపంచాయతీలో నూతన ( డి టి ఆర్)25 కె.విట్రాన్స్ఫార్మర్ ను కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్ లైన్ ఇన్స్పెక్టర్ రాజుతో కలిసి కొబ్బరికాయ ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ రమేష్ రవి యాకూబ్ నరసింహా సాయి మల్లు తదితరులతో కలిసి ప్రారంభించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# దత్తాత్రేయస్వామినిదర్శించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు

ప్రజా గొంతుక//హత్నూర జులై10//

గురు పౌర్ణమి సందర్భంగా హత్నూర మండల పరిధిలోని మధుర దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘు నందన్ రావు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎంపీ రఘునందన్ రావు కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో సభా పతి పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎంపీ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి రోజు దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదం అన్నారు. ప్రజలంద రు సుఖ సంతోషాలతో ఉండాలని,పాడిపంటలు మంచిగా పండి రైతన్నలు చల్లగా ఉండాలని ఆయన కోరారు.కాగా గురు పౌర్ణమి సందర్భంగా ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. సభా పతి పంతులు ఆధ్వర్యంలో పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నాగ ప్రభు గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురలియదవ్,మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్.మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,%వాదీజ% రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాపగరి రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఇంటి నుండి బోనాలు సమర్పణ.. సిహెచ్ యాదయ్య

,అమీర్పేట్ గ్రామంలో.. గురు పౌర్ణమి సందర్భంగా. బొడ్రాయికి బోనాలు సమర్పించుకున్న భక్తులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగాగత సంవత్సరం పౌర్ణమి రోజున బొడ్రాయి శంకుస్థాపన కార్యక్రమం జరుపుకోవడం జరిగింది ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా బొడ్రాయి అభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది తదుపరి బొడ్రాయికి ప్రతి ఇంటి నుండి బోనం తీసుకోవచ్చు నైవేద్యం ఎక్కించారు మన గ్రామ దేవత బొడ్రాయి గ్రామం లో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ బసవ శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీటీసీ పెంటల కుమారి రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, మాజీ సాగునీటి చైర్మన్ సిహెచ్ . యాదయ్య, ఆవుల నర్సింహా, ఆవుల అశోక్, మాధురి చంద్రయ్య,మరియు, భక్తులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు



# విద్యా విజ్ఞానదాతలు గురువులు.

జ్ఞానం,నైతికత,ధర్మమార్గాన్ని చూపించే గురువుల సేవలు వెలకట్టలేనివి.

రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

గురు బ్రహ్మ,గురు విష్ణు గురుదేవో మహేశ్వరహ,గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అనే నానుడిని గురుపౌర్ణమి సందర్భంగా కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో చిన్నప్పుడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు గురుపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పరందాములు,మహంతయ్య,దాస్, రాంచంద్రయ్య గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ ప్రపంచానికి అష్టాదశ పురాణాలను అందించిన మహర్షి,మానవ జీవన విలువలను మహోన్నతంగా గీత రూపంలో అందించిన దేవర్షి,సనాతన ధర్మ వారధి..సాంస్కృతిక వికాస సారథి,వేదాల ఉపనిషత్తుల సారాన్ని పురాణాలుగా అందించిన ఆది గురువు,వ్యాస భగవానుల జన్మదినం గురు పౌర్ణిమని అన్నారు.అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమార్గంలో ముందుకు నడిపించే జ్ఞానదాత గురువు అని కొనియాడారు.అలాంటి గురువులను గౌరవించుకోవడం మన బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిల్లయ్య, జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకట్రామిరెడ్డి, చౌడపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు బందయ్య,బాలకిష్ట రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి హన్మంతు, మండల ఉపాధ్యాక్షులు కొండా అంజి,కార్యదర్శి రామచంద్రయ్య, రాజశేఖర్,గాదె మల్లేష్,ప్రశాంత్, వెంకటేష్,బెందురు అంజి,వెంకటేష్, బూత్ అధ్యక్షులు అంజి,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంద్రా తెలంగాణ సెంటిమెంటును మళ్లీ తెరమీద తెచ్చే కుట్ర


భువనగిరి జూలై 10 ప్రజా గొంతుక ప్రతినిధి



ఆంధ్ర తెలంగాణ సెంటిమెంటును మళ్లీ తెరమీదకు తెచ్చే కుట్ర. బిఆర్ఎస్ పార్టీ .చేయడం అవివేకమని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు ఆయన గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉద్యమకారులు అప్రతమతతో ఉండాలన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు ఉన్న అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ .ఎనిమిది లక్షల కోట్ల అప్పు చేయడమేమిటని ఆయన అన్నారు. ఇచ్చిన అప్పును సక్రమంగా వినియోగించుంటే రాష్ట్ర ఎప్పుడో అభివృద్ధి చెందేదన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లుకే. పరిమితమైందని మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 60,000 ఉద్యోగాలు ఇచ్చామన్నారు.హరీష్ రావు కేటీఆర్ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేయడం సహించరాదన్నారు ఆరు నూరైనా బడకచర్ల ప్రాజెక్టును కానివ్వమన్నారు కేటీఆర్ నీవు ఒక ఎమ్మెల్యే వి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయినిది.కాదన్నారు మీకు చేతనైతే మీ నాయనను కేసీఆర్ ను చర్చ రమ్మని చెప్పండి అని సవాల్ విసిరారు చాలెంజి చేయాలంటే ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ చేయాలి కానీ ఛాలెంజ్ చేసే అర్హత నీకు లేదు కేటీఆర్ అన్నారు నీకు చేతనైతే దమ్ముంటే కేసీఆర్ దగ్గర నుంచి ప్రతిపక్ష హోదా తెచ్చుకొని మాట్లాడాలన్నారు.

# శిష్యుని జీవితాన్ని తీర్చిదిద్దే శిల్పి.. గురువు – శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ గ్రామంలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురు పూర్ణిమ సందర్భంగా ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ప్రసిద్ధ గురువర్యులు శ్రీ శ్రీ శ్రీ కోమందూరి శేషాచార్యులు కి శ్రీరాములు పాదపూజ చేసి ఘనంగా సత్కరించి గురువర్యుల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గురు సేవలు, ఆధ్యాత్మిక మార్గదర్శనం మన ప్రాంత ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సంస్కృతి పరంగా గురుపూర్ణిమకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు తమ గురువులను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు తులసి ముఖేష్ ముదిరాజ్, పసునూరి బిక్షపతి చారి, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, చెవ్వ శ్రవణ్ కుమార్, భీమ్ రాజ్, నీలా రవి నాయక్, ఇంద్రవత్ రవి నాయక్, అమర్నాథ్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు సూల ప్రభాకర్, ధ్యాసాన్ని తిరుపతి రెడ్డి, తుమ్మల రమేష్, విక్కీ సాగర్, అంజిరెడ్డి, మురళి చారి, కృష్ణారెడ్డి, పాండురంగా రెడ్డి, శ్యామ్ సుందర్ రావు, వేణుగోపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు హైందవి రెడ్డి, బీజేవైఎం నాయకులు రవీందర్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, నిఖిల్ సింగ్, మనీష్ ముదిరాజ్ జెడి పవన్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడీ గురి చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




నేషనల్ హెల్త్ మిషన్(ఎన్ హెచ్ ఎం)లో గత 25 ఏళ్లగా పైగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వ కుండా శ్రమదోపిడీ చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరా పార్క్ వరకు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ...జిల్లా నుంచి పల్లె వరకు అన్నిస్థాయిలో రాష్ట్రంలో ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్నారన్నారు.వెంటనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎన్.హెచ్.ఎం. ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నర్సింహ మాట్లాడుతూ...ఎన్ హెచ్ ఎంలో పని చేస్తున్న 78 క్యాడర్స్ కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ జూన్ 28న ఎన్హెచ్ఎం డైరెక్టరేట్ కార్యాలయం లో సమ్మె నోటీస్ ఇచ్చాము.కానీ ఎలాంటి పరిష్కారం కాలేదు.కావున ఈరోజు మహాధర్నా ఇందిరాపార్క్ లో నిర్వహించడం జరిగింది.ముఖ్యమైన 8 డిమాండ్స్ గురించి జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ..ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులకు గత పీ.ఆర్.సీ.సందర్భంగా రావాల్సిన ఏడు నెలల పీ ఆర్ సి ఏరియర్స్ నేటికీ అందలేదన్నారు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారంగుల బాలసుబ్రహ్మణ్యం,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సిద్దిపేట రాజేశ్వరి రెడ్డి,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎల్.సురేష్ నాయక్,జనగామ జిల్లా అధ్యక్షురాలు గంగరబోయిన జ్యోతి,ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మధుకర్,పల్లె దావఖన డాక్టర్స్ డాక్టర్ పుట్ట మహేందర్ రావు,డాక్టర్ శ్రీనివాసు,డాక్టర్ దయానంద్,డాక్టర్.వినయ్,మేడ్చల్ జిల్లా కోశాధికారి పార్థసారథి,నవీన్,2వ ఏఎన్ఎంలు శ్యామల,ఎమ్.ఎల్.హెచ్.పి నల్గొండ జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జనగాం జిల్లా,ఎం.ఓ.అసిస్టెంట్ దిలీప్ కుమార్,ఆయుష్ డిపార్ట్మెంట్ ఎన్.శ్రీనివాస్,అకౌంటెంట్ మమత,నరసింహులు,దుర్గ,ఏఎన్ఎంలు సంధ్య,వినోద,సపోర్టింగ్ స్టాఫ్ అశోక్,శ్రీనివాస్,కాంటిజెంట్ వర్కర్స్ మల్లేశం,ఆంజనేయులు,శ్రీనివాస,కవిత,సాంబరాజు,రామనాథం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఓసి చెక్కు అందజేసిన,ఎమ్మెల్యే

భువనగిరి జులై 10 ప్రజా గొంతుక ప్రతినిధి.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన సంగు. లిఖిత కు, రెండు లక్షల రూపాయలు ఎన్ఓసి చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం.అనిల్ కుమార్ రెడ్డి, అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, మత్స్య గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, కొత్త నర్సిరెడ్డి పాల్గొన్నారు,

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 11 జులై 2025

# అడక్వసిని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

బోయ రాములు జిల్లా అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం
యాదాద్రి భువనగిరి. ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో జీవో నెంబర్ 2 లో ఉన్న అడక్వసి వల్ల అనేక మంది ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ రాక అన్యాయం జరుగుతుంది. కావున జీవో నెంబర్ 2 లో ఉన్నటువంటి అడక్వసీ అనే పదాన్ని తొలగించి ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్స్లో న్యాయం చేయాలని .అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు ఇన్ సర్వీసులో హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి.ఓ. 342 పూర్తి స్థాయిలో అమలు చేయుటకు అడ్డంకిగా ఉన్న 26559 మెమో ను రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంచడానికే మెగా ఆయిల్ ఫామ్

# ప్లాంటేషన్ డ్రైవ్...ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:10



ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సహకారం తో, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ నల్లగొండ ఆధ్వర్యంలో,కొండమల్లేపల్లి మండల కేంద్రం లో గురువారం నాయిని జమున – మాధవ రెడ్డి, సుభాష్ రెడ్డి 16.2 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో, మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా 'ఆయిల్ పామ్' మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ వరి పంటకు ప్రత్యామ్నాయంగా, మూడు రెట్లు అధిక దిగుబడి మరియు ఆదాయాన్ని అందించే సులభతరమైన బహువార్షిక వాణిజ్య పంట అయినటువంటి ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ మొక్కను ఒకసారి నాటితే 4 వ సంవత్సరం నుండి నిర్విరామంగా 30 సంవత్సరాల వరకు సరాసరిన ఎకరానికి 10 నుండి 12 టన్నుల దిగుబడిని తీసుకోవచ్చు మరియు ఎకరానికి లక్ష ఇరవై వేల నుండి లక్ష యాభై వేల వరకు నికర ఆదాయాన్ని పొందవచ్చు అలాగే ఈ పంటకు జంతువుల నుండి గానీ,దొంగల నుండి గానీ ఎటువంటి బెడద ఉండదు. ఆయిల్ పామ్ వేసిన రైతు ఈ పంట నుండి ప్రతి నెల ఆదాయాన్ని తీసుకొనే సౌకర్యం కలదు.మిగతా పంటలతో పోల్చినపుడు ప్రకృతి వైపరీత్యాలను మరియు చీడ పీడలను తట్టుకునే శక్తి చాలా ఎక్కువ. మరే పంటలో సాధ్యం కాని బహుళ పంటలు (మల్టీ స్టోరీడ్) పండించి బహుళ ప్రయోజనాలు పొందగలిగే అవకాశం ఉన్న ఏకైక పంట అనగా ఆయిల్ పామ్ మూడవ సంవత్సరం వయసు నుంచి ఇందులో అంతర పంటగా కోకో,వక్క, మిరియాలు, తమలపాకు, హెలికానియామ్స్, రెడ్ జింజర్ వంటి అదనపు ఆధాయాన్నిచ్చే పంటలు కాకుండా సూపర్ నేపియర్ గడ్డి పెంచుకొని పాడి పంటల ద్వారా గేదెలను, ఆవులను, గొర్రెలను మరియు మేకలను పెంచడం ద్వారా మాంసం మరియు పాల అమ్మకం ద్వారా కూడా రైతు అదనపు ఆదాయాన్ని పొందగలిగే వెసులుబాటు కలదు. తదుపరి నల్లగొండ జిల్లా డీహెచ్ ఎస్ ఓ అనంత రెడ్డి మాట్లాడుతూ ఈ పంట సాగుకు ప్రభుత్వం100 శాతం రాయితీతో మొక్కలు సరఫరా చేస్తూ, మొక్కకు నీరు అందించే డ్రిప్ పరికరాలకు కూడా రాయితీ అందిస్తుంది మరియు మొదటి నాలుగు సంవత్సరాలకి మొక్కల యాజమాన్యానికి ఎకరానికి 4200 చొప్పున ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా రైతు ఖాతాలో జమ చేయబడుతుంది అని రైతులకు వివరించారు. అలాగే పతంజలి కంపెనీ డీజీఎం యాదగిరి మాట్లాడుతూ భూమి మరియు నీటి వనరులు ఉన్న ప్రతీ రైతు సాంప్రదాయ వ్యవసాయ పంటల నుండి ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల వైపు రావాలని సూచిస్తూ, నాగార్జున సాగర్ నియోజకవర్గం లోని అనుముల మండలం లో సెప్టెంబర్ లో ఆయిల్ పామ్ మిల్లు ను పెడుతున్నట్టు రైతులకు వివరిస్తూ, ఎవ్వరూ కూడా అధైర్య పడకుండా ఆయిల్ పామ్ ని నాటుకోవాలని సూచించారు.మీటింగ్ ప్రారంభం ముందే కార్యక్రమాని హాజరైన రైతులకు ఆయిల్ పామ్ పంట యొక్క ఉపయోగాలు మరియు భవిష్యత్ అవకాశాల గురించి పతంజలి సౌత్ నల్గొండ మేనేజర్ డా. మధుసూదన్ రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో పతంజలి కంపెనీ ఏజీఎం రామకృష్ణయ్య, కొండమల్లేపల్లి మార్కెట్ చైర్మన్ జమునా – మాధవ రెడ్డి ,దేవరకొండ ఉద్యాన అధికారి రవినాయక్, నిడమనూర్ ఉద్యాన అధికారి రిషిత, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, పీఏసీ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మల్లేపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, గుడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లేపల్లి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వయ్య, పతంజలి కంపెనీ ప్రతినిధులు, మరియు 150 మంది ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటు తాం..

మండల పార్టీ అధ్యక్షుడు రాంచండా రెడ్డి
ప్రజా గొంతుక//హత్నూర జులై10//



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చటుతామని సంగారెడ్డి జిల్లా హత్నూర మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి రామచంద్రా రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడచినప్పటికి అభివృద్ధి శూన్యం అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చాక కల్ల బొల్లి మాటలు చెప్పుతుందన్నారు.రైతులకు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటికీ పూర్తిస్థాయి లో రుణ మాఫీ చేయలేకపోయిందన్నారు.రుణ మాఫీ కాక ఇప్పటికీ రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్రం లో ఏమైనా అభివృద్ధి చెందింది అంటే అదికేవలం కెసిఆర్ అయంలోనే అని ఆయన ఎద్దేవా చేశారు.ఇప్పటికే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని రానున్న సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో సత్తా చాటి చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.


# గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జులై 10 :





మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ గురు పీఠంలోని శ్రీ దత్తాత్రేయ, శ్రీ సాయిబాబా ఆలయాలలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను రాజా రమణా గౌడ్ వాణి దంపతుల ఆధ్వర్యంలో, వేద పండితులు శ్రీ శాస్త్రుల వామన్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. దత్తాత్రేయ స్వామి కి, అభిషేకము, సాయిబాబా హారతి కార్యక్రమం, హెూమం, నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, ఆలయ ట్రస్ట్ సభ్యులు రాజా రమణా గౌడ్ వాణి దంపతులు అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్రాగౌడ్, జిల్లా మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు, గూడూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, ఆలయ ట్రస్ట్ సభ్యులు, మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,భక్తులు, శ్రీ గురు పీఠం సేవకులు కొంతన్ పల్లి సత్యనారాయణ గౌడ్, బల్కంపేట భాస్కర్, మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.




# శ్రీ చైతన్య పాఠశాలకు అనుమతి మంజూరు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా బ్యూరో: జులై: 10

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య పాఠశాలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు పాఠశాల ఇంచార్జ్ షేక్ యాస్మిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అనుమతి పత్రాన్ని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తికి గురువారం అందజేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు గమనించాలని పాఠశాలలో అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు.తమ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు.

# గురు పౌర్ణమి సందర్భంగా.. సాయిబాబా మరియుఖిల్లా మైసమ్మ తల్లిని దర్శించుకున్న దేపభాస్కర్ రెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి నెంబర్ దేప భాస్కర్ రెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం డివిజన్లో అల్మాపురి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం ఖిల్లా మైసమ్మ తల్లిని రామకృష్ణ పురం డివిజన్ చైర్మన్ సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దేప భాస్కర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి లింగస్వామి గౌడ్ జ్ఞానేశ్వర్ యాదవ్ శేఖర్ ముదిరాజ్ శ్రీశైలం పెద్దవూర సైదులు సందీప్ నబి శ్రీధర్ హరి విప్లవ రెడ్డి మరియు తదితరులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బిసి, ఎస్సీ,ఎస్టీ,జెఏసి కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండల తహసీల్దార్ కి వినతిపత్రం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జులై:10



ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని బిసి,ఎస్సీ, ఎస్టీ,జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో అనుముల మండల తహసీల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది,మన తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు గ 22 లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు వీరిలో 60 శాతం మంది విద్యార్థులు తాము చదువుకుంటున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్న వారు కాబట్టి ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని ప్రైవేట్ స్కూల్ బస్సులు వచ్చి ఏ విధంగా తీసుకువెళ్తున్నాయో ఆ విధంగా ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక బస్సు చొప్పున ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యార్థులను స్కూలుకు తీసుకువెళ్లాలి ఇలా చేస్తే దీని ద్వారా వారి సమయం వారి శక్తి వారి ప్రతిభ వృధా కాకుండా ఉంటుంది చదువు పైన మరింత శ్రద్ధ పెడతారు కాబట్టి ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయి ప్రభుత్వ స్కూళ్లు మూతపడకుండా ఎక్కువమంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్లోనే చదువుకునే అవకాశం ఉంటుంది తద్వారా పేద మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువ మంది చదువుకునే అవకాశం విద్యావ్యవస్థ కూడా మెరుగు పడుతుంది కొంతమేరకు సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లు సరిగ్గా ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుంది తప్పకుండా ఈ డిమాండ్ ను నెరవేర్చాలని మీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ, ఎస్సీ ,ఎస్టీ, జే ఏ సి తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో డి ఎస్పీ సాగర్ నియోజకవర్గ కో ఇంచార్జ్ మామిడి రవి,మండల నాయకులు గోవర్ధన్ లక్ష్మణ్ వంశీ రాజు నాగరాజు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అల్లీపూర్ పద్మనాయక వెలమ సంఘం సంక్షేమానికి చేయూత

ప్రత్యక్ష ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

పద్మనాయక వెలుమ సంక్షేమానికి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలంగాణ రాష్ట్ర పౌల్ట్రీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జూపల్లి భాస్కర్ రావు అన్నారు గురువారం రోజున హైదరాబాదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్లిపూర్ గ్రామానికి చెందిన పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేయడానికి రెండు లక్షల రూపాయలు వెలుమ సంక్షేమ సంఘంఅధ్యక్షులు రత్నాకర్ రావు ఆధ్వర్యంలో గండ్ర శ్రీనివాస్ రావు సహాయ సహకారాలతోహైదరాబాద్ కి చెందిన తెలంగాణ పౌల్ట్రీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జూపల్లి భాస్కర్ రావు అధ్యక్షులకు అందజేశారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ అల్లిపూర్ కు చెందిన పద్మనాయక వెలుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. పద్మనాయక వెలుమ సంక్షేమానికి పాటుపడే వ్యక్తులకు వ్యవస్థలకు తన వంతు సహకారం తప్పక ఉంటుందని భాస్కర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐవా ప్రధాన కార్యదర్శి పూసుకూరి శ్రీకాంత్ రావు, గండ్ర శ్రీనివాస్ రావుగారికీ పద్మనాయక వెలుమ సంఘం యువజన అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస రావు కోశాధికారి ద్యావనాపెల్లి వేణుగోపాల్ రావు సంఘం తరుపున భాస్కర్ రావు కి, శ్రీనివాస్ రావు కి, శ్రీకాంత్ రావు గార్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి అకాల మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం దిల్వార్ గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాలమరణం చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలోభాగస్వాములు అయిన సబితా ,"చంద్రశేఖర్ రెడ్డి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయి" అని పేర్కొన్నారు.అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.



## గురు పూర్ణిమ సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

పిల్లోనిగూడ, జూలై 10(ప్రజా గొంతుక):

పిల్లోనిగూడ ప్రాథమిక పాఠశాలలో గురు పూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కిశోర్ మరియు సరితలకు చిరు సన్మానం చేశారు. వారి సేవలను గుర్తిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జుర్కి రమేష్ పటేల్ మాట్లాడుతూ"ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి వారు చేసే కృషి అభినందనీయమైనది. ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా చిన్నారులకు సన్మాన పట్ల గౌరవ భావన పెరుగుతుంది" అని తెలిపారు.అదే కార్యక్రమంలో మాట్లాడిన ఉపాధ్యాయులు కిశోర్,సరిత అన్నారు."ఇలాంటి గౌరవాలు మాకు మరింత బాధ్యతను గుర్తుచేస్తాయి. ప్రతి విద్యార్థి జీవితం వెలుగులు నింపేందుకు మా శ్రమను కొనసాగిస్తాం. పిల్లల విజయమే మా గౌరవం" అని పేర్కొన్నారు.కే. నరసింహ, పి. సుధాకర్, శ్రీకాంత్, విజయ్, కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పాఠశాలలో భక్తి గీతలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది



## గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆశీస్సులు పొందినఎమ్మెల్యేసబితాఇంద్రారెడ్డి

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో గురు పౌర్ణమి సందర్భంగా షిరిడి సాయినాధుని ఆలయాన్ని సందర్శించిన బిమహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ:"గురువులు మన జీవితాన్ని మార్గనిర్దేశం చేసే మహానుభావులు. ఆశీస్సులతోనే మన ప్రయాణం సార్థకమవుతుంది," అని అన్నారు.తదుపరి, ఆమె అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మత్స్య రైతుల దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో మత్స్య రైతుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని రైతులకు వారికి కావలసిన సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎఫ్ ఓ శివప్రసాద్ కార్యాలయ సిబ్బంది డైరెక్టర్ యంగల రవికుమార్ మరియు జిల్లా మత్స్య రైతులు పాల్గొనడం జరిగింది.



## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//హత్నూర జులై10//

గురు పౌర్ణమి సందర్భంగా హత్నూర మండల పరిధిలోని మధుర దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కి ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి సన్నిధిలో సభా పతి పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ,వర్షాలు బాగా పడి రైతులు సంతోషంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,మాజీ ఎంపీపీ నర్సింలు, యువనాయకుడు తుమ్మల పల్లి కిషోర్,మాజీ సర్పంచ్ శ్రీకాంత్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రాణాలతో ఆట జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం

ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదే

హైదరాబాద్, జూలై 2 (ప్రజా గొంతుక)



రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేషనల్ హైవే రోడ్డుపై కార్మికులతో సెంటర్ డివైడర్లపై పారిశుద్ధ్య పనులు చేయించడం ప్రమాదకరమని, ఈ విధంగా పనులు కొనసాగిస్తే ప్రమాదం జరిగితే పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని ఏఐటీయూసీ నేతలు హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ (శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్ ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు.నేషనల్ హైవే రోడ్డుపై వాహనాలు అతివేగంగా ప్రయాణించే పరిస్థితుల్లో సెంటర్ డివైడర్లపై పనిచేస్తున్న కార్మికులు ప్రాణాపాయంలో ఉన్నారని పేర్కొన్నారు. ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా పనులు చేయించడం వల్ల యాక్సిడెంట్లకు అవకాశముందని, కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు.కార్మికులకు ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులదేనని స్పష్టం చేశారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు 15 క్యాజువల్ లీవులు కల్పిస్తూ సర్కులర్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ లీవులు అమలులోకి వచ్చేలా పేస్ స్కానింగ్ యాప్‌లో ప్రత్యేక ఆప్షన్ కల్పించాలని కోరారు.వినతిలో పేర్కొన్న అంశాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని అడిషనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మద్దిలేటి పాల్గొన్నాడు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్,(జులై 10)సూర్యాపేట:



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువతలోనే దాగి ఉందన్నారు. యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్ పాత్ర మరువలేనిదని చెప్పారు. దేశంలో నిరంకుశ పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వానికి యువత త్వరలో చరమగీతంపాడి రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడం ఖాయమన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్ నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజీక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్ పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజా సమస్యలతో పాటు పార్టీ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలను యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఐవైసీ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ కు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహాయ సహకారులు ఎప్పుడు ఉంటుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ బలోపేతానికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ కృషి అభినందనీయమని వారు ప్రశంసించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలో 1500 మోటార్ సైకిళ్ళతో వైట్ హౌజ్ నుండి కొత్తబస్టాండ్, శంకర్ విలాస్, పాత బస్టాండ్, పిఎస్ఆర్ సెంటర్ మీదుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 11 జులై 2025

# భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు

తల్లితండ్రులు గురువులను గౌరవించాలన్న కోల రవీందర్ ముదిరాజ్
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




గురు పౌర్ణమి సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం శాఖ వారు అధ్యక్షులు ఈ సి హెచ్ చారి, కార్యదర్శి కోల రవీందర్ ముదిరాజ్, జిల్లా పరిషత్ షాపూర్ నగర్ హెడ్మాస్టర్ తిరుపతి రెడ్డి, జిల్లా పరిషత్ నెహ్రూ నగర్ హెడ్మాస్టర్ , ఎం ఈ ఓ శ్రీమతి జెమినీ, అధ్యక్షులు సిహెచ్ చారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ..... ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువుల గౌరవించాలని క్రమశిక్షణతో చదువుపై ఏక గ్రత,సంస్కారం నేర్చుకోవాలని వివేకానందుని సూక్తులు ఆయన జాతికి అందించిన అటువంటి చరిత్రను ప్రతి విద్యార్థి చదవాలని తెలియజేసారు. అధ్యక్షులు సిహెచ్ చారి మాట్లాడుతూ..... గురువులకు తల్లితండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు చదువుకోవాలని పాఠశాలలో ఉండే ఆరు ఏడు గంటలు మాత్రమేనని మిగతా 17 గంటలు ఇంటి దగ్గరే ఉంటారని కావున తల్లితండ్రులకు ఆసరాగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పినటువంటి పాఠాలను శ్రద్ధగా విని ఈ పాఠశాలకు,ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని విద్యార్థులకి గీత బోధన చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ..... ప్రభుత్వం బీద విద్యార్థులకై కోట్ల రూపాయలు ఖర్చుపెడుతుందని డ్రెస్సులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు అందిస్తుందని దీనిని ఉపయోగించుకొని ఇక్కడ బీఎస్సీ, బీఈడీ మంచి ఉపాధ్యాయులతో విద్యా అందిస్తున్నామని శ్రద్ధగా విని ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంచిగా చదువుకుంటే ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థులకు 90% ప్రభుత్వ ఉద్యోగాలు మనకే వస్తాయని ఆమె విద్యార్థులకు తెలియజేసారు.ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ..... మా యొక్క పాఠశాలలు టెన్త్ లో 92% శాతం సూచించిన సాధించామని మాకు సరైన గదులు ఉన్నాయని మంచి ఆటస్థలం ఉందని ఇక్కడ చదువుతున్నటువంటి ఉపాధ్యాయులను ఉపయోగించుకొని పై చదువులు కావున మా యొక్క విద్యార్థులను పాఠలకు సక్రమంగా చెబుతున్నామని మా యొక్క పాఠశాలకు విద్యార్థులు సక్రమంగా రావడం సంతోషకర విషయం అని ప్రసంగించారు.ఈ పాఠశాలకు ఎవరైనా దాతలు ఉన్నట్లయితే సహకరించి మా యొక్క పాఠశాలను అభివృద్ధికై తోడ్పడాలని మేము మా సహాయ శక్తులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేసారు.

# మీడియాపై దాడి రాజ్యాంగంపై దాడిలాంటిదే: బీఎస్పీ దొడ్డి శ్రీనివాస్

వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేయే కుట్రలకు తెరలేపింది ప్రజాస్వామ్యంపై ముప్పు రంగారెడ్డి, జూలై 10 (ప్రజా గొంతుక):




"మీడియాపై దాడి చేయడం అంటే రాజ్యాంగ హక్కులపై దాడి చేయడం లాంటిదే" అని బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ అడ్వకేట్ దొడ్డి శ్రీనివాస్ అన్నారు. మీడియా వెనక్కి తగ్గితే ప్రజాస్వామ్యానికి ముప్పు తప్పదని స్పష్టం చేశారు.వార్తాసంస్థలు ప్రజల పక్షాన నిలబడే గొంతుకలని, అటువంటి గొంతుకల్ని అణిచివేయాలనే కుట్రలు కొన్ని రాజకీయ పార్టీల ప్రోత్సాహంతో జరుగుతున్నాయన్నారు. "గుండాలను ప్రోత్సహిస్తూ జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిని తక్షణమే శిక్షించాలి. కలం పవర్ ఏంటో చూపించాల్సిన అవసరం వచ్చింది" అన్నారు."మంచిని పెంచాలి, ప్రజలకు పంచాలి %-% అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుంది" అని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నుండి బీఎస్పీకి వచ్చిన ఆహ్వానం మేరకు జర్నలిస్టుల సంఘ సమావేశానికి హాజరుకాలేకపోయామని, అయినప్పటికీ బీఎస్పీ ఎల్లప్పుడూ మీడియాకు అండగా ఉంటుందని తెలిపారు.

# పల్లె నరసింహకు ఘన సన్మానం

సాంస్కృతిక సలహా మండలి సభ్యునిగా ఎంపికపై సిపిఐ నాయకుల అభినందనలు
శంషాబాద్, జూలై 10 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న పల్లె నరసింహను రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక సలహా మండలి సభ్యునిగా నియమించడాన్ని పురస్కరించుకొని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి కలిసి పూలబొకే అందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.."పల్లె నరసింహ ప్రజా సమస్యలను నాటకరంగం ద్వారా అందిస్తున్న విభిన్న కళాకారుడు. సామాజిక స్పృహ కలిగిన ఆయన వంటి వ్యక్తులు ప్రభుత్వ స్థాయిలో అవకాశం పొందడం గర్వకారణం. ఇది ప్రజల గొంతుకకు ప్రభుత్వ వేదికగా మారుతుంది" అని అన్నారు.అలాగే నర్రగిరి మాట్లాడుతూ.."కళా రంగంలో పల్లె నరసింహ పోషిస్తున్న పాత్ర అమోఘం. ప్రజానాట్యమండలి ద్వారా సామాజిక విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఆయనకు సలహా మండలిలో అవకాశం రావడం సానుకూల పరిణామం" అని అభిప్రాయపడ్డారు.సన్మానితుడు పల్లె నరసింహ మాట్లాడుతూ.."ఇది వ్యక్తిగత గౌరవంగా కాక, కళాకారుల సాధనకు గుర్తింపు లభించిన సూచనగా భావిస్తున్నాను. ప్రజల గొంతుకను సాహిత్యం, నాటకం, సంగీతం రూపంలో ముందుకు తీసుకెళ్లే బాధ్యత మరింత పెరిగినట్టే" అని తెలిపారు.

# గురు పౌర్ణమి సందర్భంగా గురువుల ఆశీర్వాదం,

-మన సంస్కృతిలో గురువులను దైవ సమానులుగా భావిస్తాం
బీజేపీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జులై 10,





గురు పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకుని బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తిగారు బిహెచ్ఇఎల్ శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ ఆలయం శ్రీ గురువు పిచ్చయ్య పంతులు ని కలిసి సన్మానించి తదనంతరం దేవాలయంలో స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం గురువు శ్రీ రామకృష్ణమా చార్యులు ని సన్మానించి ఆయన ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గురువులను ఎంతో గౌరవించాలని, వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు.తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మనిచ్చి జీవితానికి సార్థకతనిచ్చేది గురువు,గురువులు నేర్పిన విద్యలే మన ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తాయి. అందుకే మన సంస్కృతిలో గురువులను దైవ సమానులుగా భావిస్తాం అన్ని అన్నారు.గురుపూర్ణిమ జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి గురువులకు 'గురు పూర్ణిమ' శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా కలకొండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామానికి చెందిన జడ్పీటీసీ సోషల్ మీడియా మండల ఇంచార్జ్ కలకొండ శ్రీకాంత్ జన్మదిన వేడుకలను గురువారం గుర్రంపోడ్ మండల కేంద్రం లో జడ్పీటీసీ క్యాంపు ఆఫీస్ నందు మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ కేక్ కట్ చేసి, శాలువా తో సత్కారించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్, గుర్రంపోడ్ సర్పంచ్ సయ్యద్ మియా, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన కిరణ్ కుమార్,రావుల కొండల్ గౌడ్,భరత్ కుమార్, దాసరి సైదులు,కొమ్ము చింటు, మార్కండేయ,శ్రీను,నర్సింహా, రాములు, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):







తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశాయిపేట పోచం మైదాన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నర్సంపేట కాశిబుగ్గ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జక్కుల విజయకుమార్ మాట్లాడుతూ టి డబ్ల్యూ జేఎఫ్ రాబోవు రోజుల్లో సంగాలకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి కార్డులు ఇంద స్థలాల కోసం ఫెడరేషన్ కృషి చేస్తుందని జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు వహించాలని ఈ సందర్భంగా త్వరలోనే అన్ని సంఘాలను కలుపుకొని నిర్వహిస్తున్నామని ఫీజు డిస్కౌంట్ విషయంలో కూడా అధికారులతో మాట్లాడి ప్రైవేట్ స్కూళ్లలో రాయితీ ఇచ్చేలా చర్యలు చేపడుతున్నామని జర్నలిస్టులకు వృత్తిపరంగా వచ్చే సమస్యలపై నిరంతరం పోరాడుదాం అని ఈ సందర్భంగా ఐక్యంగా తమ హక్కుల సాధనకు సహకరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల స్వామిదాస్, ఉపాధ్యక్షుడు వెల్ది,రాజేందర్,సహాయ కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్,రాష్ట్ర కమిటీ రాంపల్లి శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్,కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్,సభ్యులు వై రవికుమార్,సతీష్,పోలేపాక మధు,దామెర రాజేందర్ సీనియర్ జర్నలిస్ట్ సాదిక్ పాషా జాతీయ కౌన్సిల్ సభ్యులు మల్లేష్ కోశాధికారి భాను సురేష్ సభ్యులు కందాలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దుగ్గొండి మండల మహిళా కాంగ్రెస్‌కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి (డి కుమార్ )

నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు మరియు నేషనల్ అధ్యక్షురాలు అల్కలాంబ స్టేట్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశానుసారం దుగ్గొండి మండలంలో నూతన కమిటీ కార్యనిర్వహణ ఏర్పాటు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిస్టిక్ అధ్యక్షుడు అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ మరియు మండల మహిళా అధ్యక్షురాలు వెండి సక్కుబాయి డిస్టిక్ కోఆర్డినేటర్ మమతా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బుర్రి సునీత పాల్గొన్నారు. నూతన మండల కమిటీ : అధ్యక్షురాలు (యధావిధిగా )వెండి సక్కుబాయి . మండల కోఆర్డినేటర్ :- పసుల సుజాత -ముద్దునూరు మండల ఉపాధ్యక్షులు:-1 రాస మల్ల సుజాత %ఎ/శీ% పొనకల్ 2 అక్క పెల్లి రమాదేవి %ఎ/శీ% తిమ్మంపేటప్రధాన కార్యదర్శి:-1గొట్టిముక్కల రమాదేవి -లక్ష్మీపురం 2 ఎల్లవేన రాజమ్మ -దుగ్గొండి కార్యదర్శి:- భూమ సుజాత -మల్లంపల్లి 2 మారేడు కొండ శ్రీమాలత -మందపల్లి సహాయ కార్యదర్శి:-పుచ్చ రమ -నాచినపల్లి కొంకటి రమ -మైసమ్మ పల్లి కోశాధికారి నల్ల శాంత తొగర్రా కోటగిరి ప్రేమలత చలపర్తి కార్యవర్గ సభ్యులు:-1 బొగ్గుల సునీత -చాపల బండ జర్రిపోతుల ఎలిషా -వెంకటాపూర్ ఎన్నికయ్యారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అంధత్వ నిర్మూలనకై ఉద్యమంలా సాగుతున్న ఉచిత కంటి శిబిరం

**కల్వకుర్తిలో 6 రోజులుగా భారీ స్పందన ఉచిత కంటి పరీక్షలు %-% శుక్లాల ఆపరేషన్లు %-% అద్దాల పంపిణీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ ఘన సేవలు** **కల్వకుర్తి, జూలై 10 (ప్రజా గొంతుక)**



"అందరికీ ఆరోగ్యం %-% అందరికీ చూపు" అనే నినాదంతో కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్ హాల్ లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల్లో మానవీయతకు ప్రతీకగా నిలుస్తోంది. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర నేత్రాలయ ప్రత్యేక వైద్య బృందం సహకారంతో ఈ శిబిరం ఆరు రోజులుగా నిరంతర సేవలతో ప్రజల నయనదైర్యంగా నిలుస్తోంది.ఇప్పటికే 5000 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, 2600 మందికి పైగా కంటి పరీక్షలు, 2000 మందికి పైగా ఉచిత అద్దాల పంపిణీ, 170 మందికి శుక్లాల సర్జరీల కోసం ఎంపిక కాగా, ఇందులో 79 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కల్వకుర్తి నియోజకవర్గాన్ని అంధత్వరహితంగా మార్చడమే మా ముఖ్య లక్ష్యం. ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. పేద ప్రజలకు చూపు తిరిగి రావడం మనకిచ్చే తృప్తికి ప్రత్యామ్నాయం లేదు. ఇది ప్రభుత్వాల పనిగా మారాల్సినది కానీ, మేము ముందుగానే మొదలుపెట్టాం," అని చెప్పారు.అలాగే రేపటితో పరీక్షల శిబిరం ముగియనుండగా, ఆదివారంతో శుక్లాల ఆపరేషన్లు పూర్తవుతాయని తెలిపారు.వైద్య బృందం %-% డాక్టర్లు ఏమంటున్నారు?శంకర నేత్రాలయ వైద్యులు డా. శివ ప్రసాద్, డా. హేమలత మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన రోగుల్లో చాలామందికి సర్జరీ అవసరమైంది. పేద ప్రజలలో కంటి సంబంధిత అవగాహన చాలా తక్కువగా ఉంది. కానీ ఇలాంటి శిబిరాల ద్వారా వారిలో మార్పు వస్తోంది. ఎటువంటి ఛార్జీలు లేకుండా ఈ స్థాయిలో సదుపాయాలు కల్పించడాన్ని మేము మెచ్చుకుంటున్నాం," అన్నారు.నిర్వాహకుల పాత్ర కీలకం,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, గణేష్, యాదయ్య, శేఖర్, నాగిళ్ల శివ, కళ్యాణ్ మొదలైన వారు ఈ శిబిరాన్ని విజయవంతంగా నడిపేందుకు రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారు.వారు పేర్కొంటూ..మా సాహసానికి ప్రజల విశ్వాసమే ప్రోత్సాహం. ఒక్క చూపు మళ్లీ వచ్చిన రోగి చిరునవ్వు మాకు బహుమతి," అన్నారు.చూపు తిరిగి పొందిన పేషెంట్ల అనుభూతి వెంకటమ్మ (వయసు 58, మధనూర్) మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలుగా కంటి చూపుతో చాలా కష్టపడ్డాను. నా మనవడిని సరిగ్గా చూడలేక బాధపడేదాన్ని. ఇప్పుడు సర్జరీ తర్వాత స్పష్టంగా చూసే స్థితికి వచ్చాను. ఇదంతా సుంకిరెడ్డి గారి దయ వల్లే," అన్నారు.రాజయ్య (65, యల్లారెడ్డిపేట) అనే వృద్ధుడు మాట్లాడుతూ మొబైల్ కూడా కనిపించదని అనుకునే స్థితి నుంచి మళ్లీ పత్రిక చదివే స్థితికి వచ్చాను. కంటి చూపుతో పాటు జీవితం కూడా తిరిగి వచ్చిందనిపిస్తోంది," అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలకు చివరి సూచనరేపటితో కంటి పరీక్షలు ముగియనున్న నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ఇంకా వినియోగించుకోని వారు తక్షణమే శిబిరానికి రావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఆదివారంతో శుక్లాల ఆపరేషన్లు పూర్తవుతాయని తెలిపారు.



## బీద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన..

గద్వాల సోషల్ రెస్పాన్స్,బిలిటీటీంసభ్యులు.
ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

గద్వాలపట్టణంలోనికుంటవీధిలోనివాసముంటున్నఅమీన్,దంపతులకు ఇద్దరుపిల్లలు.ఒకరుఅమ్మాయి,ఒకరుఅబ్బాయి. తండ్రి అమీన్ లారీ డ్రైవర్,గాపనిచేస్తూ,తల్లిదినసరికూలీగాపనిచేస్తూ,ఇబ్బందిగాజీవనంకొనసాగిస్తున్నారు.ఉన్న ఫళంగా వీరి అమ్మాయి తైసిన్ కు పారామెడికల్ క్రిటికల్ కేరు కోర్సు లో మహబూబ్,నగర్,కాలేజీ నందు సీటువచ్చింది. సంవత్సరానికిరూ40000/-లుఫీజుకట్టమనికాలేజీ వారు చెప్పగా అంత ఫీజు కట్టే పరిస్థితి లేదని అమ్మాయిచదువుకునేందుకునిరాకరించగా,తల్లిదండ్రులు దిక్కుతోచని మపరిస్థితుల్లో ఉండగా ఆనోటఈనోటసోషల్,మీడియాలోతెలుసుకుని,ఆర్థికసహాయంఅందించమనిసోషల్,రెస్పాన్స్,బిలిటిటీంని, ఆశ్రయించగాటీంసభ్యులుసామాజిక బాధ్యతగా భావించిరూ42000/-లచెక్కును వారి చేతుల మీదగా తైసీన్ తల్లికి అందజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలోనాగేష్ అయ్యన్న బెంజిమెన్ అశోక్,తదితరులుపాల్గొన్నారు.



## తిరుమలతిరుపతిదేవస్థానంలోభజనలుచేసిన

రామాపురం గ్రామ శివ కేశవ భజన మండలి సభ్యులు.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల. దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లి మండల పరిధిలోని రామాపురం గ్రామ శివకేశవ భజన మండలిభక్తులుగురువారం(గురుపూర్ణిమ)సందర్భంగాతిరుమలతిరుపతిదేవస్థానంలో హరి నామ స్మరణలతోపాటు అఖండభజనలుచేశారుఈ సందర్భంగా వారు మీడియాతోమాట్లాడుతూ,గురుపౌర్ణమిసందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తనలో భాగంగా శివకేశవభజన మండలిభక్తులుభజనలుచేసినట్టు,తిరుమలలోజరిగేఅఖండహరినామసంకీర్తనలుప్రతిసంవత్సరంనియమ,నిష్టతలతోస్వామివారిసన్నిధిలో భజనలుచేస్తామనిఅక్కడ భజనలు చేయడం వల్లతమజీవితంధన్యమైనట్లు భావిస్తామని, ఈ భజన మండలి లో రామాపురం గ్రామానికి చెందిన (15) మంది భక్త మండలి భక్తులం భజన చేస్తామని, స్వామివారి దగ్గర భజన చేయడం వల్లతమమనసుపులకిస్తుందనీ ఈ సందర్భంగా భజన భక్తులు అన్నారు. రామాపురం గ్రామ శివ కేశవ భజన మండలి భక్తులుతిరుమలతిరుపతిలో భజనల్లోచేయడం వల్లతమగ్రామకీర్తి,ప్రతిష్టలుతెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్,రాష్ట్రంలోకూడాపాగుతాయనివారు తెలిపారు. భజన చేసిన బృందానికి ఈ సందర్భంగా గ్రామంలో ఉండే ప్రజలతో పాటు మండల,తాలూకా,జిల్లా స్థాయిప్రజలు,ఈసందర్భంగావారికికృతజ్ఞతలు,ధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో వి. గోపాల్ రెడ్డి ఆర్ ఎన్ బీచ్ పల్లి టి. శివయ్య ఆర్.ఎన్.రాజువి.కరుణాకర్ రెడ్డి సి.బందన్న బి.మనోహర్,కె.పరుశురాముడు కే.సోమశేఖర్ సి.బీసన్న వి.గోవర్ధన్ రెడ్డి కే.వెంకటరాముడు కే.గోవిందు,కంసలి.వీరేంద్రచారికే.సుంకన్నతదితరగ్రామవాసులుపాల్గొన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

నర్సంపేట నియోజకవర్గంఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతోదుగ్గొండి మండలం దేశాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కానుగుల కౌసల్య సదానందంబేస్మెంట్ లెవెల్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి విడుదల బ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో 1,00,000-00 ఒక లక్ష రూపాయలు నగదు జమ చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యేదొంతి మాధవ రెడ్డి కి మరియు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాసరెడ్డి మరియు ఎర్రోళ్ల బాబు క్లస్టర్ ఇంచార్జ్ ఇంకోలి రాజేశ్వరరావు గార్లకు దేశాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తరేణి రాజబాబు మరియు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ అసోల సురేష్ తొగరు గోవర్ధన్ చల్ల నాగరాజు నల్లబెల్లి సురేష్ గార్లకు మండల అధికారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి దిలీప్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు లబ్ధిదారులు కానుగుల కౌసల్య సదానందం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం

## దుగ్గొండి లో గురు పౌర్ణమి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండల కేంద్రంలో గురుపౌర్ణమి సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించిన పాండవుల రమేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షులు ఎర్రెల్ల బాబు మరియు నర్సంపేట ఏఎంసి డైరెక్టర్ బట్టు పైడి,మండల యూత్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ,మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య,మండల నాయకులు కూరతోట సురేష్,బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,సీనియర్ నాయకులు కొమ్మ లక్ష్మయ్యఎర్రెల్ల కమలాకర్,మాలోతు వెంకన్న,మైనర్,కొలగాని రవి,బొమ్మనేని కుమార్,యూత్ నాయకులు కొలుగూరి సుమంత్,గాజు శివాజీ,బూర్గుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 11 జులై 2025

# విద్యాసంస్థను సీజ్ చేయాలి

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిఇవోకి వినతి పత్రం అందజేత ప్రజా గొంతుక న్యూస్, (జులై 10)సూర్యాపేట: సీబీఎస్ఈ పేరుతో విద్యార్థుల తల్లి తండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థను వెంటనే సీజ్ చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ గురువారం చేశారు. బీబీగూడెం సమీపంలోనిపాఠశాల కు ఎలాంటి అనుమతులు లేవని వెంటనే సీజ్ చేయాలని డిఇవో అశోక్ కు



వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఇలాంటి విద్యాసంస్థలతో పేద, బలహీన వర్గాలు చదువు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యను వ్యాపార చేసే సంస్థలలాగా మారిపోయాయని, విద్యాసంస్థలపై గుర్తింపును రద్దు చేయకుంటే డీఈవో ఆఫీస్ ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బారి అశోక్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు,చింత నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజబోయిన శ్రీకాంత్, అంజి,గోపి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక పెబ్బేరు-

పెబ్బేరులో ఏఎస్ఐ గా పనిచేసిన జయరాం సార్ వారికి ఎస్సైగా ప్రమోషన్ వచ్చి నారంపేట వెళ్తున్న సందర్భంగా నూతన ఎస్సై జయరామ్ సారు వారికి పెబ్బేరు పోలీస్ స్టేషన్లో సన్మానించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమం ఎస్సై యుగంధర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ ఏ రమేష్, డాక్టర్ బర్త్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరస్వామి, మాజీ వార్డ్ నెంబర్ ఎస్ రామకృష్ణ, శ్రీనివాసులు, రాముల యాదవ్, జక్కుల వెంకటయ్య నాయుడు, ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



# కరకట్టను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

మండలంలోని ముంపు ప్రభావిత గ్రామమైన దుమ్ముగూడెంలోని కరకట్ట ప్రదేశాన్ని ఇరిగేషన్ అధికారులు గురువారం సందర్శించారు. దీనిలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఈఈ సయ్యద్ హమీద్ జానీ గోదావరి నది వరద తీవ్రత అంశాలను స్థానిక ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉగ్ర గోదావరి ఏ సంవత్సరాలలో ఏ ఏ స్థాయిలలో ముంపుకు గురిచేసిందన్న విషయాలపై ఆరా తీశారు. కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి ముందస్తుగా మరమ్మత్తుల చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు వరద తీవ్రతను అంచనా వేస్తూ కరకట్ట ముంపు తీవ్రతకు పటిష్టమైన చర్యల ద్వారా రక్షణగా నిలిచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోడిఈ మధుసూదన్ రావు, ఏఈలు రాజ్ సుహాస్, హర్ష నాగ్, పిటి ఎండి మస్తాన్ వలి బేగ్, వర్ ఇన్స్పెక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుకి అగ్నిప్రమాదం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరువు జులై 10

డి పి డబ్ల్యు ఎస్ స్కూల్ బస్సు అగ్నిప్రమాదంపై హుటాహుటిన స్పందించిన బి.ఆర్.ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్,ఈరోజు ఉదయం కిష్టారెడ్డిపేట్ పరిధిలోని కళ్యాణ్ వెంచర్ వద్ద ఢిల్లీ పబ్లిక్ వరల్డ్ స్కూల్ బస్సులో అగ్నిప్రమాదం జరిగింది. డ్రైవర్ అప్రమత్తతతో విద్యార్థులు సురక్షితంగా బయటపడినప్పటికీ బస్సు పూర్తిగా దగ్ధమైంది.ఈ సంఘటనపై హుటాహుటిన స్పందించిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ , ఘటన స్థలానికి చేరుకొని ఆర్ టి ఓ అధికారులు, మహేంద్ర కంపెనీ ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి పూర్తి



వివరాలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏర్పుల కృష్ణ , శ్రీనివాస్ , శ్రీకాంత్, శివ, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# 'కేటీఆర్ పిచ్చిగా మాట్లాడొద్దు'

కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ పిచ్చికుక్కలాగా మాట్లాడొద్దు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నప్పుడు వారి సమస్యలపై, అభివృద్ధి అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదికే సరైనది" అని కాంగ్రెస్ పార్టీ బల్మూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్పై మండిపడిన ఆయన, అసెంబ్లీ వేదికను వదిలిపెట్టి వ్యక్తిగత విమర్శలతో పరుషమైన పదజాలాన్ని ఉపయోగించడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ప్రజలు నమ్మికతో ఓటేసిన నాయకులు ఇటువంటి



ప్రవర్తన చేయడం సరికాదని వ్యాఖ్యానించారు."పిచ్చికుక్కలా తిరుగుతే ప్రజలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుంది" అంటూ హెచ్చరించారు. బాధ్యత ఉండి, చిత్తశుద్ధి ఉంటే మాజీ సీఎం కేసీఆర్ను కూడా అసెంబ్లీకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

# సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పునఃప్రారంభం

నేతల సందర్శన, భవిష్యత్ కార్యాచరణపై చర్చ ప్రజా గొంతుక/శంషాబాద్

శంషాబాద్ మండల పరిధిలోని మగ్దుంభంలో గురువారం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం పునఃప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ శ్రీ నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై కార్యాలయాన్ని సందర్శించారు.కార్యక్రమంలో శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి శ్రీనివాస్ ఎమ్మెల్సీ సత్యాన్ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, మండలంలో పార్టీ కార్యకలాపాలు,



ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, "సిపిఐ పార్టీ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాట పంథాలో ముందుకు సాగుతుంది. రాష్ట్రంలో ఆర్థిక, సామాజిక అసమానతలు, రైతుల సమస్యలు, కూలీ వర్గాల హక్కులు వంటి అంశాలపై పార్టీ ధృడంగా పోరాడుతుంది'' అని తెలిపారు. అలాగే, కార్యకర్తల ఏకతా, పట్టుదల, సిద్ధతపై ఆయన ప్రశంసలు కురిపించారు.కార్యక్రమంలో పార్టీ బలోపేతానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరగ్గా, మండల స్థాయిలో సమావేశాలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు, యువతను పార్టీ వైపు ఆకర్షించే ప్రయత్నాలపై దృష్టి పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీకి చెందిన మండల, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, యువజన నేతలు పాల్గొన్నారు. కార్యక్రమం పాజిటివ్ ఉత్సాహంతో ముగిసింది.

# శివాలయ విగ్రహాలపై దాడిని ఖండిస్తూ హిందు వాహిని ర్యాలీ


ప్రజా గొంతుక గాజులరామారం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధి గాజులరామారం 125 డివిజన్ కైసర్ నగర్ లో బుధవారం మధ్యాన్నం సమయంలో శివాలయం మార్కండేయ ఆలయంలో నంది ,వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేసి, నందిపైన ఉన్న వస్త్రాన్ని కాల్చి హుండీలో అగ్గి పుల్లలను వేసి ఆలయంలో గుడి గంటలను విరగొట్టారు. వరుసగా హిందూ దేవాలయాల పైన జరుగుతున్న ఘటనలను తీవ్రంగా ఖండిస్తూ ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలను తీసుకురావాలని హిందూ మనోభావాలు హిందూ దేవాలయాలను కాపాడడానికి హిందు వాహిని ఎప్పుడు ముందుంటుందని ఈ దుశ్చర్య పై వ్యతిరేకంగా కైసర్ నగర్ హనుమాన్ ఆలయం నుండి శివాలయం వరకు హిందువాహిని ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆలయ కమిటీ, హిందూ వాహిని సభ్యులు, బీజేపీ నాయకులు, మహిళలు వివిధ హిందూ సంఘాలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హిందు వాహిని ర్యాలీ నిరసన కార్యక్రమం పోలీసుల బందోబస్తు మధ్య కొనసాగింది ఎసిపి మేడ్చల్ , సూరారం సి ఐ, ఎస్ఐ కానిస్టేబుల్లు, మహిళా పోలీస్ బందోబస్తు ర్యాలీ ప్రశాంతంగా జరిగింది . ఎసిపి మాట్లాడుతూ అతిత్వరలో నిందితులను పట్టుకుని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ రాంజీ, హరి, హిందూవాహిని – శ్యామ్, ప్రతాప్, శేషు,వినోద్, జగదీశ్బీజేపీ – జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్, గరిగే శేఖర్,చందు,బాలకృష్ణ, లీగల్ సెల్ శివానంద్, యువమోర్చ శ్యామ్,శ్రీధర్, ఓబీసీ మోర్చా లక్ష్మణ్, పులి రాజు, మహిళ మోర్చా రేవతి సింగ్, రాజు యాదవ్,కే కుమార్, వీరచారీ, ప్రశాంత్, బలరాం









# భక్తి శ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు..


కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 10 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్, రాజీవ్ గృహకల్ప, గచ్చిబౌలి డివిజన్ లోని నేతాజీనగర్ పలు కాలనీలలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు. తెల్లవారు జాము నుండే సాయిబాబా దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏది ఆశించకుండా గురువు తన శిష్యుడికి విద్యను నేర్పిస్తారు. దాంతో శిష్యుడు తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తాడు. ఇదీ గురు శిష్యుల సంబంధం, ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధమని పేర్కొన్నారు. గురువులను ప్రతి విద్యార్థి గౌరవించుకునేందుకు కృషి చేయాలని, అప్పుడే సంస్కారవంతమైన విద్య లభిస్తుందని వివరించారు. విద్యార్థులు గురువు బాటలో నడిస్తే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, నారాయణ, లక్ష్మణ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బసవయ్య, మనోజ్, శ్రీనివాస్, కుమార్, మహేందర్, షఫీ మహిళలు చంద్రకళ, లక్ష్మి, కుమారి, సుధారాణి, గంగ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం 11 జులై 2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:
దుమ్ముగూడెం మండలంలో గురువారం గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని దుమ్ముగూడెం లక్ష్మీనగరం గ్రామాలలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయాలలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీనగరం సాయిబాబా ఆలయంలో ఉదయం ఐదున్నర గంటలకు కాకడ హారతి 7:30 గంటలకు భక్తులచే స్వయంగా పంచామృత అభిషేక కార్యక్రమం అనంతరం సాయిబాబా వారిని అలంకరించి అష్టోత్తర శతనామార్చన కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సంధ్య హారతి, రాత్రి 8 గంటలకు పవళింపు హారతి కార్యక్రమాలు భక్తుల జయ జయ ధ్వనుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సంకల్పకర్త గుడ్ల త్రివేణి, అప్పల్ రెడ్డి, కాంతమ్మ, రవణమ్మ, అనుసూర్య, నరేంద్ర రెడ్డి, భావన, భీష్మాచార్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన డిసిపి నీ సన్మానించిన టి.జే.యు

(ప్రజాగొంతుక)జనగామ.జులై 10జనగామ వేస్ట్ జోన్ డిసిపి 2025 సంవత్సరానికి గాను ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన సందర్భంగా రాజమహేంద్ర నాయక్ కలిసి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్మానించడం జరిగినది. కోశాధికారి చేల్లోజు నవీన్ చారి అయోధ్యలో ప్రత్యేక పూజలు చేయించి తెచ్చిన ప్రసాదాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డు మన డిసిపి కి రావడం ఎంతో గర్వకారణం అన్నారు జనగామ పోలీసులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రతి విషయాన్ని తెలుపుతూ జర్నలిస్టులకు వారధిగా నిలుస్తూ జనగామ లా అండ్ ఆర్డర్ ను కాపాడుతున్నారు అన్నారు. అవార్డు గ్రహీత డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది జనగామ ప్రజలకు నేను సేవలందించడం ఎంతో గర్వకారణం ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.




# అప్లై చేసిన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలి

### తిమ్మంపేట మాజీ సర్పంచ్ విద్యాసాగర్

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి పౌర సరఫరాల శాఖ వరంగల్ జిల్లా అధికారి డి క్రిష్టయ్య కి వినతి పత్రం అందజేసిన దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామ మాజీ సర్పంచ్ టీజీఏ జిల్లా అధ్యక్షులు మోడెం విద్యాసాగర్ మాట్లాడుతూతిమ్మంపేట గ్రామానికి చెందిన రేషన్ కార్డ్ లబ్ధి దారులు దాదాపుగా 200వందల పై చిలుకు వున్నారు వీరి అందరివీ కూడా డీఎస్ఓ పెండింగ్ అని ఆన్ లైన్లో చూపిస్తుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకాంఘా ఈ నెల 14వ తారీకు నల్లగొండలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణి కార్యక్రమం చేపడుతుంది కావున ఈ లోపు అందరివీ పెండింగ్ లేకుండా లబ్ధి దారులకు అందరికి రేషన్ కార్డ్స్ వచ్చే విధంగా కృషి చెయ్యాలి అని జిల్లా అధికారిని కోరడం జరిగింది. మళ్ళీ తరువాత సైట్ వస్తలేదు అని లబ్ధి దారులను మీసేవ చుట్టూ తిప్పడం కూడా సరి కాదు అని ఇప్పటికే లబ్ధి దారులు ఏంతో ఆశ తో ఎదురుచూస్తున్నారు అని జిల్లా అధికారికి తెలియ చేసారు. ఈ కార్యక్రమములో %దీ=వా% పార్టీ నాయకులు మామూనూరి విగ్నేష్, స్వామి తదితరులు పాలుగోన్నారు.

# సమాజంలో గురువులకు విశేషమైన స్థానం ఉంది : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 10 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఫేస్ 2 లో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా జరిగిన వేడుకలలో సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానమార్గంలో ముందుకు నడిపించే జ్ఞానదాతలైన గురువులకు నమస్సులతో గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. సనాతన భారతీయ సంప్రదాయంలో గురువుకు విశేషమైన స్థానం ఉంది. ఏ తరహా విద్యను నేర్పే గురువైనా పూజనీయుడే! తల్లి దండ్రుల తరవాత అంతటి సమున్నతమైన స్థితి గురువులది. ఆచరించి చూపి విద్యార్థులకు ఆలంబనగా నిలిచేది ఆచార్యుడు. శ్రద్ధాసక్తులతో, భక్తి విశ్వాసాలతో గురువు నుంచి జ్ఞానాన్ని అందుకునే విద్యార్థికి భవిష్యత్తు బంగారు మయమవుతుంది అని మనుస్మృతి ప్రస్తావించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సుప్రజ ప్రవీణ్, మిరియాల రాఘవరావు, ఉరిటీ వెంకట్ రావు, శ్రీనివాస్ నాయక్, రాజయ్య , సందీప్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 10 (ప్రజాగొంతుక) : గురు పౌర్ణమి మహోత్సవం సందర్భంగా మియాపూర్ గ్రామంలో సాయిబాబా ఆలయానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, %+ఎవీజ% స్టాండింగ్ కమిటీ సభ్యుడు, %జూఎఎ% ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, బాలింగ్ యాదగిరి గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, రాగిర్ శ్రీకాంత్ , వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, అశోక్ గౌడ్, %=వ్రా% కృష్ణ గౌడ్, %=వ్రా% రవి గౌడ్, %=వ్రా% శ్రీనివాస్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, కూన సత్యం గౌడ్, బందరు గోపాల్ ముధిరాజ్, తాండ్ర వెంకటేష్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర శ్రీనివాస్ గౌడ్, చేగూరి హనుమంత్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, చేగూరి సాయి గౌడ్, చేగూరి కిరణ్ గౌడ్, చేగూరి క్రాంతి గౌడ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, కందికొండ శ్రీనివాస గౌడ్, రామకృష్ణ గౌడ్, తాండ్ర సాయి గౌడ్, మన్నె సురేష్ ముధిరాజ్, తిరుపతి, మన్నె విజయ్ ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్, మన్నె కుమార్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, బండారు చిరంజీవి ముధిరాజ్, బండారు అనిల్ ముధిరాజ్, బాబు గౌడ్, ప్రకాష్ గౌడ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్స్ కప్ స్వీకరించడం గర్వకారణం : జగదీశ్వర్ గౌడ్


శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 10 (ప్రజాగొంతుక) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. గత వారం ఉప్పల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన కార్పొరేటర్స్ స్పోర్ట్స్ మీట్ లో షటిల్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి విజయం సాధించడం ఆనందంగా ఉందని, నేడు హైదరాబాదు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, తోటి కార్పొరేటర్స్,స్టాండింగ్ కమిటీ సభ్యులు కమిషనర్ కర్నన్ చేతుల మీదుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్స్ కప్ స్వీకరించడం నా జీవితంలో గర్వకారణమైన,మరిచిపోలేని ఘట్టం అని అన్నారు. ఈ అవకాశం ఇచ్చిన గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వాహకులకు, నా తోటి ఆటగాళ్లకు, కార్పొరేటర్లకు నా ప్రయాణంలో నాకు మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జులై 10 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకి చెందిన పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన రూ.6,00,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరు పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పురెందర్ రెడ్డి, నాని, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు గురిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి




జులై 10 ప్రజా గొంతుక స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నన్ను బెదిరింపులకు గురిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ సీనియర్ నాయకురాలు బండి రత్తమ్మ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన గురువారం జరిగింది వారి వివరాల ప్రకారం నేను గత 20 సంవత్సరాల నుండి సిపిఐ పార్టీలో పని చేస్తూ ఉన్న క్రమంలో పార్టీ వేసిన గుడిసెలలో నాకు ఒక ప్లాట్ ను కేటాయించడం జరిగిందని తెలిపారు అందులో నేను బేస్ మెంట్ కట్టుకుందామని గురువారం మేస్త్రీలను కూలీలను పిలిచి పనులు చేస్తుండగా కొందరు నాయకులు నన్ను బెదిరించి సిమెంట్ మాలు కల్పిన నా పనులను ఆపమని నానా బూతు మాటలు తిడుతూ పనులను నిలిపివేయడం జరిగిందని ఆరోపించారు వారి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం జరిగేలా చూడాలని ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు.